విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:294 | మంగళవారం మే 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

- వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం
- విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం
- దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం
- విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో చంద్రబాబు



రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ – 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పేజీ 2లో ▶

# ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేల రాజీనామా



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం చవిచూసిన అన్నాడీఎంకే (ూ×ూణవీఖ)కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. సోమవారం ఆ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి, ఆ తర్వాత టీవీకే మంత్రి ఆదవ్ అర్జునను కలిశారు. మరగతం కుమారవేల్, జయకుమార్, సత్యభామ తమ రాజీనామా లేఖలను అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు సమర్పించారు. పేజీ 2లో ▶

## ప్రధాని మోదీతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భేటీ



- దిల్లీలో ప్రధాని మోదీతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భేటీ
- సేవా తీర్థ్‌లో జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చ
- అటల్ స్మృతి న్యాస్ సొసైటీ ఛైర్మన్‌గా వెంకయ్యనాయుడు బాధ్యతలు

2లో

## కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్



హైదరాబాద్: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదన్నారు. పేజీ 2లో ▶

## అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



- తెలంగాణ రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలో పూర్తి ప్రాధాన్యత
- పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం
- రెండు రాష్ట్రాల త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విధంగా చర్యలు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా–కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. పేజీ 2లో ▶

# డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

- గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది
- అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి
- రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష



గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల–2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. పేజీ 2లో ▶

## పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్



2లో

## బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

- ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం
- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



మిగతాది 2లో

## అత్తారింట్లో విద్యుదాఘాతం.. అల్లుడి మృతి



ఆత్మకూరు (అమరచింత): అత్తారింట్లో శుభ కార్యానికి వచ్చిన అల్లుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లాలో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన ఆంజనేయులు (42) శనివారం ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని అత్తారింటికి వెళ్లారు. సోమవారం ఉదయం బావమరిది కుమారుడి తొట్టెల కార్యక్రమం ఉండటంతో ఇంటిని నీటితో శుభ్రం చేయడం కోసం నీరు అవసరమని మోటారు ఆన్ చేయడానికి బోర్డు వద్ద స్విచ్ వేస్తుండగా విద్యుదాఘాతానికి గురై స్పృహ కోల్పోయి పడిపోయారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై జయన్న తెలిపారు.

## ఇశాన్వీ నుంచి బయటకు వచ్చాం

- నోటీసులపై 27న వివరణ ఇస్తాం
- విజయవాడ ఎంపి కేశినేని చిన్ని



2లో

## భక్తుల జేజే ధ్వనాల మధ్య దివ్య క్షేత్రం భద్రాద్రిలో అంగరంగ వైభవంగా గోదావరి హారతి.





**జన సముద్రం న్యూస్ మే 25 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి చొరవతో దివ్య క్షేత్రం భద్రాచలం లోపుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి పరాభవ నామ సంవత్సరం అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం అష్టమి ఆదివారం స్థానికుల,భక్తుల ఆనం దోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతి ఆదివారం గోదావరి హారతి నిర్వహిస్తుండడంతో గోదావరి హారతిని తిలకిం చే భక్తుల సంఖ్యను మరింత పెరుగుతోందనితపురోహిత సంఘం అధ్యక్షులు రామవఝుల. రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి స్నాన ఘట్టాల వద్దప్రదేజరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేంద్రియానా0 నయనం ప్రధానం అన్నట్లు, పంచభూతాలలో నీరు అత్యంత ప్రధానమైనదని, ఆ నీరు మనకు అంది స్తున్న జీవనధులను, మనం పూజించాల్సి ఉన్నదని దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో భద్రాద్రి రామ క్షేత్రంలో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదికి ప్రతిఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ,గోదావరి నదికి హారతులు సమర్పించడం జరుగు తోందని పురోహితులు తెలిపారు.అధికస్య అధికం ఫలం అన్న నానుడి ప్రకారంఈఅధిక జేష్ట మాసం లోశ్రీరామునికి ప్రీతికరమైన ఆదివారం రోజు చాలా విశేషమైనదని, ఈ సందర్భంగా హారతులు సమర్పించడం వల్ల లోక కళ్యాణం జరిగి, ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పదం వైపు పయనించి ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉంటారని పురోహితులు తెలిపారు అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతోభద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదని నిర్వాహకులు తెలిపారు. ముందుగాగణపతి పూజ, దీపోత్సవం, భక్తులచే స్పృశింపచేసి న పూజ ద్రవ్యాలతో సీతారామచంద్ర స్వామి వారికి,గోదావరి నది మాతకుఅష్టోత్తర శతనామార్చన చేసి అనంతరం శ్రీ సీతారాములకు , గోదావరి మాతకు హారతులు సమర్పించారు.ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని పూరోహితులు అన్నారు.అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి రవికుమార్ , లక్ష్మి దంపతులు సమర్పించిన ప్రసాదం భక్తులకుపంపిణీ చేయడం జరి గింది, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, కదంబరి. కృష్ణ శర్మ, తేజ శర్మ, కంజర్ల. సుబ్రహ్మణ్యాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కూలిన వంతెనతో కాలనీవాసుల ఇబ్బందులు..

### వెంటనే పనులు పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి

**నాగారం( మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా)25 మే (జనసముద్రం న్యూస**

మేడ్చల్ జిల్లా, నాగారం డివిజన్ పరిధిలోని హరితపురి కాలనీ మరియు విజయపురి కాలనీల మధ్య ఉన్న కనెక్టివిటీ బ్రిడ్జి గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వరదలకు కూలిపోయిన విషయం తెలిసిందే. దీంతో గత తొమ్మిది నుంచి పది నెలలుగా రెండు కాలనీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.






వంతెన లేకపోవడంతో స్థానిక ప్రజలు దూరప్రాంతాల మీదుగా ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులను కలిసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు కాకుంట్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ను కలిసి వంతెన పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.
అలాగే రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా అధికారులకు ప్రత్యేక వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ నివాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 25**

మహబూబాబాద్, జిల్లా లో
ఐటీడీఏ ఎటునాగారం ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువకులకు వివిధ రంగాలలో ఉచిత భోజన వసతి తో ఉచిత శిక్షణ కల్పించబడునని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీస్కిల్ టెక్నీషియన్. (ఎలక్ట్రికల్), 94 రోజులు, ఎయిర్ కండీషనర్ టెక్నీషియన్, 122 రోజులు. ఫైబర్ ఆప్టికల్ టెక్నీషియన్, 103 రోజులు. కోర్సులకు వయసు. 18 నుంచి 35 సంవత్సరాలు. పదవ తరగతి ఆపైన చదువుకొని ఉండవలెనని ఇట్టి కోర్సులు పి ఎం హెచ్ (బాలురు) మహబూబాబాద్ నందు ప్రారంభం అగుచున్నవని అన్నారు.కావున ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువకులు తమ యొక్క దరఖాస్తులను కలెక్టరేట్, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసు మహబూబాబాద్ నందు దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. కావున ఈ యొక్క అవకాశాన్ని గిరిజన నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోగలరని శిక్షణానంతరం వివిధ ప్రముఖ ప్రైవేటు కంపెనీల నందు ఉపాధి అవకాశాలు కల్పించబడును. మరియు సర్టిఫికెట్ ఇవ్వబడునని అన్నారు.వివరాలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9849560585 సంప్రదించవలెనని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఇశాన్వీ నుంచి బయటకు వచ్చాం

మొదటిపేజీ తరువాయి
ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సనీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ.35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. సోమవారం విజయవాడలో కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ.35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరగలేదని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు. లిక్కర్ స్కామ్‌లో తన భార్యకు నోటీసులు వచ్చినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అప్పుడు పెట్టిన కంపెనీలో తన భార్య ఒక డైరెక్టర్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ఆ కంపెనీకి నోటీసు వచ్చిందే తప్ప.. తన భార్యకు ఎలాంటి నోటీసు రాలేదని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్

మొదటిపేజీ తరువాయి
"వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతాం. హైదరాబాద్‌లో 3 కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించబోతున్నాం. అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. చెల్లి, బావ ఫోన్లు ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదు" అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి
భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల మద్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

మొదటిపేజీ తరువాయి
ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళల కెప్టెటన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా హర్మన్‌ప్రీత్ పద్మ శ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు. నిరుడు సొంతగడ్డపై భారత జట్టుకు వన్డే ప్రపంచకప్ కట్టబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. 48 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీమిండియాను విశ్వవిజేతగా నిలిపింది. దిగ్గజ కెప్టెన్లు డయానా ఎడుల్జి, శాంత రామస్వామి, అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్ వంటి వాళ్లకు సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకున్న కౌర్‌ను భారత ప్రభుత్వం పద్మ శ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం సంప్రదాయ దుస్తుల్లో హాజరైన హర్మన్‌ప్రీత్ ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డును అందుకుంది. నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన భారత జట్టు తొలిసారి జగజ్జేతగా అవతరించింది.

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

### రతన్ టాటా హబ్ ద్వారా

# స్టార్టప్‌లకు ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి
దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించు కుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ – 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు. రూ.200 కోట్లతో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వందపార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని ప్రస్తావించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామని స్పష్టం చేశారు. శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని చెప్పుకొచ్చారు. రూ.28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యుర్లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టిజి భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీనివాస్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేల రాజీనామా

మొదటిపేజీ తరువాయి
ఇటీవల తమిళనాడు అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో టీవీకే (ఎఖ) ప్రభుత్వానికి.. సీవీ షణ్ముగం నేతృత్వంలో 20 మందికి పైగా అన్నాడీఎంకే అసమ్మతి ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. వారిలో ఇప్పుడు రాజీనామా చేసిన వారు కూడా ఉన్నారు. దీంతో మదురాంతకం, ధారాపురం, పెరుందురై నియోజకవర్గాలు ఖాళీ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ అక్కడ ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మాజీ సీఎం పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకే అసెంబ్లీ ఎన్నికల్లో 47 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. వరుసగా రెండోసారి అధికారానికి దూరం కావడంతో పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తమైంది. దాంతో విజయ్‌కు మద్దతు ఇచ్చే విషయంలో పార్టీ రెండుగా చీలిన సంగతి తెలిసిందే.

## ప్రధాని మోదీతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భేటీ

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భేటీ అయ్యారు. దిల్లీలోని సేవా తీర్థ్‌లో ఆయనతో సమావేశమయ్యారు. వెంకయ్యనాయుడు 2025 డిసెంబర్ నుంచి అటల్ స్మృతి న్యాస్ సొసైటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. దిల్లీలోని వాజ్‌పేయీ స్మారకమైన 'సదైవ్ అటల్' నిర్మాణం మొదలు ప్రస్తుతం నిర్వహణ బాధ్యతలను కూడా ఈ సొసైటీనే చూస్తోంది. ఈ నేపథ్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ఆలోచనలు, సిద్ధాంతాలు, విలువలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు సొసైటీ తరఫున రూపొందించుకోవాల్సిన విధివిధానాలపై ప్రధానితో వెంకయ్యనాయుడు చర్చించారు.

# డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

మొదటిపేజీ తరువాయి
ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రాచూరులో ఘనంగా స్వేరోస్ విక్టరీ డే....

- మలావత్ పూర్ణ విజయం అమ్మాయిలకు స్ఫూర్తి.....
- పేద విద్యార్థుల ఆశల కలలకు రెక్కలు తొడిగిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దే ....
- జ్ఞాన సమాజ నిర్మాణం లక్ష్యంగా స్వేరోస్ ముందడుగు...
- సీనియర్స్ స్వేరో నాగేష్...

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 25**

లక్షలాదిమంది పేద బడుగు బలహీన వర్గాల బిడ్డల కలలకు రెక్కలు తొడిగిన ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దని సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ సోమవారం వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో స్వేరోస్ ఆధ్వర్యంలో విక్టరీ డేను నిర్వహించారు. రాచూర్ స్వేరో నాయకులు గోకమళ్ళ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విక్టరీ డే కార్యక్రమానికి సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దుబ్బ నాగేష్ మాట్లాడుతూ

మలావత్ పూర్ణ విజయం వెనుక డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్



కుమార్ త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం అని అన్నార్.

ప్రపంచంలోనే అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన గిరిజన బాలిక మలావత్ పూర్ణ చారిత్రాత్మక విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 25న స్వేరోస్ విక్టరీ డే నిర్వహిస్తున్నట్లు నాగేష్ అన్నారు.

మారుమూల తండాలో జన్మించిన ఒక గిరిజన బిడ్డ ఖ్యాతి ప్రపంచ పటంపై నిలబెట్టిన ఘనత నా ప్రవీణ్ కుమార్ ధని అన్నారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరవంలో వెనుకబడ్డ వర్గాల అభ్యున్నతి జరగాలంటే జ్ఞాన సమాజం నిర్మాణమే శరణ్యమని పేర్కొన్న గొప్ప దూరదృష్టి గల నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. గురుకుల కార్యదర్శిగా సమయంలో వేలాది పేద, అణగారిన వర్గాల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు.

అనేక ఒడిదుడుకులు, విమర్శలు , ఆటంకాలు ఎదుర్కొంటూనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపి "స్వేరో" అనే భావజాలాన్ని



ఉద్యమంగా తీర్చిదిద్దారని తెలిపారు. హిమాలయాలపై స్వేరోస్ జెండాతో పాటు ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చిత్రపటాన్ని, గురుకులాల రూపశిల్పి డాక్టర్ ఎస్సార్ శంకరన్ చిత్రపటాలను ఆవిష్కరించడం సామాజిక చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని అన్నారు.

మలావత్ పూర్ణ విజయం కేవలం ఒక విద్యార్థి విజయమే కాదని, అది సామాజికంగా వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి, బాలికల ఆత్మస్థైర్యానికి ప్రతీకగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. పేద పిల్లల కలలకు రెక్కలు తొడిగిన గురువుగా, మార్గదర్శిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు దుబ్బ శంకర్,రమేష్ దుబ్బ వంశీ, కొమ్ము నాగరాజు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మలావత్ పూర్ణ సాధనను స్మరించుకున్నారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం





- టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి
- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

మోటకొండూరు:-రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు.సోమవారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి.ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని,రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని,ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు.పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు.రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కాడే ఉపేందర్,కానుగంటి శ్రీనివాస్,వడ్డబోయిన బిక్షపతి,యాదగిరి,చంద్రయ్య,మల్లేష్,శ్రీధర్,బాలమ్మ,నర్సమ్మ,లక్ష్మి,చంద్రమ్మ,తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు,రైతులు,మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2026" పురస్కారం అందజేత

- ప్రజాసేవకు గుర్తింపుగా ఎస్ హెచ్ సి ఎస్ సికి అరుదైన గౌరవం
- రవీంద్రభారతిలో అవార్డు అందుకున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ
- పారదర్శకత కోసం కృషికి "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్" అవార్డు
- డాక్టర్ చంటి ముదిరాజ్
- నేతృత్వంలోని కమిటీకి రాష్ట్ర స్థాయి గుర్తింపు

**ఎల్కతుర్తి మే 25 (జనసముద్రం)**

తెలంగాణ సమాజంలో సమాచార హక్కు చట్టం - 2005 మరియు పౌర హక్కుల రక్షణకై, పారదర్శకతకై నిరంతరం శ్రమిస్తున్న "సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ( ఎస్ హెచ్ సి ఎస్ సి)" కి దక్కిన అరుదైన గౌరవం నిన్న రవీంద్రభారతి వేదికగా సాకారమైంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నుండి ఈ ఏడాదికి గానూ ఎంపికైన ప్రతిష్టాత్మక



"బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2026 అవార్డును కమిటీ ప్రతినిధులు అత్యంత వైభవంగా అందుకున్నారు.హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి లతో పాటు కమిటీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ చారిత్రాత్మక క్షణంలో భాగస్వాములు అయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, మరియు గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అవార్డును అందుకున్న అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మిన్నంటింది.ఇది ప్రతి సభ్యుని నిరంతర కృషికి దక్కిన గౌరవం

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు సమాజంలో మనం తెస్తున్న మార్పుకు, మన నిబద్ధతకు దక్కిన సగర్వ నిదర్శనం.నిరంతరం



ప్రజాసేవలో భాగస్వాములవుతున్న మన కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ రోజు ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈ గౌరవాన్ని అందుకోగలిగాం. ఈ పురస్కారం భవిష్యత్తులో మన బాధ్యతను మరింత పెంచింది. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో మన సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది" అని సగర్వంగా ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకుని, సరికొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరికీ పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.ప్రజాసేవలో సగర్వంగా.. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య,బోగం విష్ణు,ముచ్చర్ల మల్లేష్,మూల జితేందర్ రెడ్డి,గుడ్డేటి ప్రవీణ్,దీపక్ కులకర్ణి,శ్రవణ్,రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు -- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి పిలుపు

- తాటి, ఈత వనాలను అగ్ని ప్రమాదాల నుంచి కాపాడాలి
- వరి కొయ్య దహనం వల్ల పర్యావరణానికి ముప్పు
- చిన్న నిర్లక్ష్యమే భారీ అగ్ని ప్రమాదాలకు కారణం
- వరి కొయ్యను ఎరువుల తయారీలో వినియోగించాలి
- మంటలతో భూమి సారం తగ్గిపోతుంది

**ఎల్కతుర్తి, మే 25: (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో వరి కోతలు పూర్తవుతున్న నేపథ్యంలో రైతులు వరి కొయ్యకు నిప్పంటించవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వరి కొయ్యను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు భారీ అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.ముఖ్యంగా మండలంలోని తాటి, ఈత వనాలు అగ్ని ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం వల్ల రైతులకు, గ్రామాలకు భారీ నష్టం వాటిల్లే అవకాశముందని తెలిపారు.వరి కొయ్యను కాల్చడం వల్ల భూమి సారం తగ్గిపోవడం, పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించడం, గాలి కాలుష్యం పెరగడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా మంటలు అదుపు తప్పి తాటి, ఈత చెట్లు, సమీప పంటలు, రైతుల ఆస్తులకు ప్రమాదం కలిగించే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు.కాబట్టి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొయ్యను పశువుల మేతగా లేదా సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో తాటి, ఈత వనాల సమీపంలో ఎవరూ మంటలు వేయకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.రైతులు పరస్పరం సహకరించుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# నూతన వివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

- కొలతలతో నిమిత్తం లేకుండా 600 రూపాయలు కూలి ఇవ్వాలి
- ---తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-వివిజి రాంజీ పథకం జూన్ ఒకటి నుండి పేరు మార్చుకొని వస్తున్న వివిజి రాంజీ పథకంతో కూలీలకు అనేక నష్టాలు జరుగుతాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు.సోమవారం రోజున బీబీనగర్ మండల పరిధిలోని జమీలాపేట గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధి కూలీల వలసలు ఆపడం కోసం



యూపీఏ వన్ గవర్నమెంట్ లో భాగమైనటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వలసను ఆపే ప్రయత్నంలో భాగంగా ఈ చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు.ఎంతో కొంత వలసాగిపోయింది ఇంటి వద్ద పని దొరుకుతుందని కూలీలు సంబరపడ్డారు.20 ఏళ్ల నుంచి సమాజానికి ఈ చట్టం ఉపయోగపడిందని అన్నారు.కానీ ఈనాడు కేంద్ర ప్రభుత్వం కూలీల మీద కక్ష కట్టి పేరు మార్చడమే కాదు,చట్టంలో అనేక లోసకులు పెట్టి రాబోయే కాలంలో కూలీలకు కూలి లేకుండా చేయడం కోసమే జరుగుతుందని అన్నారు.బడ్జెట్లో కేటాయించిన డబ్బులు వేరే ఇతర పనులకు ఉపయోగించు కోవచ్చని,వీటిపై సర్పంచులకే అధికారం ఉంటుందని అన్నారు.ఇదే గనుక జరిగితే ఒక్కరోజు కూడా కూలి దొరకడం కష్టం మని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% డబ్బులు ఉపాధి పనిలో ఖర్చు చేయాలని నిర్ణయించడం సరైనదని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా పారా,గడ్డపార,తట్ట,మెడికల్ కిట్టు,టెంటు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్,కొలతలతో నిమిత్తం లేకుండా రెండు పూటల ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు,నాయకులు రేసు రామచంద్ర రెడ్డి,చినాల లలిత,మిరపకాయల మంగమ్మ,చినాల రజిత,వంగూరి పోచమ్మ,వరిగంటి గంగమ్మ,చినాల జానమ్మ,పత్తి అంజమ్మ,కుక్కట్ల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ సభ్యుడు ఎస్.కె జానీమియా అకాల మృతికి సంతాపం

**జన సముద్రం న్యూస్ మే 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

హుజూర్నగర్ పట్టణానికి చెందిన పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ ఐ ఎన్ టియు సి యూనియన్ సభ్యుడు ఎస్ కే జానిమియా గారు నిన్న గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఐ ఎన్ టి యు సి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ జానిమియా గారు ఐఎన్టీయూసీకి నిబద్ధతగల కార్యకర్తని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి యొక్క పార్థివ దేహంపై ఐ ఎన్ టి యు సి జెండాగప్పి పూలమాలతో నివాళులు అర్పించినారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని



వ్యక్తం చేసినారు, కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, చింతకాయల రాము,కాకి సుబ్బారావు, గుండెబోయిన వెంకన్న,ఎర్రయ్య, రెడితి వెంకన్న, గడ్డం నాగరాజు, సైదులు,

# గర్భిణీలకు బలవర్ధకమైన ఆహారం అందివ్వాలి

- ---పోషకాహార మేళాలో జిల్లా కలెక్టర్ హైమావతి

**జనసముద్రం న్యూస్ కోహెడ మే 25 : (కోహెడ ప్రసాదరావు)**

గర్భిణీ స్త్రీలకు బలవర్ధకమైన పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మేళ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పోషకాహార మేళ లో భాగంగా స్టాల్ లో ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసారు. చాలా బాగున్నాయని, అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఇలాంటి ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ సంబంధించి పలు పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ వారం మహిళ శిశు సంక్షేమం భాగంగా ఇక్కడ పోషకాహార మేళ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుందని వివరించారు.పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ప్రతి వారం వారిగా గర్భిణీ మహిళలకు ఆకుకూరలు, పండ్లు, ప్రకృతిలో లభించే రకరకాల ఆహారాలు ఇలా ప్రతిదీ ప్రభుత్వం అందిస్తుందనీ వీటిని తినడం ద్వారా గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తుందని శిశువు జన్మించిన తరవాత కూడా కొన్ని వారాల పాటు ఈ పోషకాహారం ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూ ఓ శారద, డిఆర్ డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథం, డి ఎచ్ ఓ సువర్ణ, డిటిసిపిఓ రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బీరప్ప స్వామి కామ రాతి దేవి కళ్యాణ మహోత్సవం

## ---ప్రత్యేక పూజలు నిర్వహించిన గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని లక్ష్మి దేవిగూడెం గ్రామంలో జరగుతున్న శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గారు మరియు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ బాను సుధాకర్,ఉపసర్పంచ్ జెల్లల మహిపాల్ రెడ్డి,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,రాఘవాపురం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,కొక్కలగొండ బాలయ్య,దొడ్డు బిక్షపతి,కొక్కలగొండ యాదగిరి,సోమ ముత్యాలు,సోమ గోపాల్,సామల ప్రవీణ్ రెడ్డి,కాసుల రఘునందన్,పల్లా భాస్కర్ రెడ్డి,ఎండి.మోయిన్,కాసుల అజయ్ గౌడ్,వార్డ్ సభ్యులు,కురుమ సోదరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కేటీఆర్, హరీష్ రావులపై మైనంపల్లి తీవ్ర విమర్శలు

- మల్కాజిగిరి కాంగ్రెస్ శ్రేణుల గర్జన
- యువతకు పెద్దపీట.. 16 కార్పొరేటర్ స్థానాలే లక్ష్యం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 25**





ఆనంద్‌బాగ్‌లోని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. సమావేశానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ సభ్యులు మరియు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని నూతన డివిజన్ అధ్యక్షుల నియామకాలను ప్రకటించారు. ముఖ్యంగా యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కమిటీలను రూపొందించారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

“దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మోసం చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్‌ది. గత ప్రభుత్వంలో బావబామ్మర్దులైన కేటీఆర్, హరీష్ రావులు వేల కోట్ల రూపాయలు సంపాదించి ఇప్పుడు ఆ డబ్బుతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ బ్యాచ్‌లను పెంచిపోషిస్తూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారు” అని మండిపడ్డారు.

“మా వద్ద అంత డబ్బు లేకపోయినా కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో దళితులను మోసం చేసింది. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది” అని స్పష్టం చేశారు.

డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. చేతనైతే భద్రాద్రి శ్రీరాముడి ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.5,000 కోట్లు తీసుకురావాలని సూచించారు.

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పరిధిలోని మొత్తం 16 కార్పొరేటర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నూతన డివిజన్ అధ్యక్షులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో బి. రాహుల్

**జన సముద్రం న్యూస్ మే 25 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**





భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో గిరిజన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, గురుకులం ఆర్ సి ఓ అరుణకుమారి, ఎస్ డి సి ఆనందకుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎంహెచ్వో సైదులుతో కలిసి స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఏజెన్సీ ఏరియా పరిధి లోని పలు మండలాలు, గిరిజన గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల సమస్యల పరిష్కారంలో వివిధ శాఖల మధ్య యూనిట్ అధికారుల సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల యూనిట్ అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన యూనిట్ అధికారులకు సూచించారు.

గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా జల గిరిజన వికాస పథకం ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక మరియు మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు,పై చదువులు చదవడానికి ఆర్థిక భృతి కల్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.

గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతలవారీగా ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఎల్ టి ఆర్ డిటి మనిధర్, డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, పి వి టి జి అధికారి గన్యా, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ మరియు ఇతర శాఖల సిబ్బంది లింగా నాయక్, నరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ ప్రవేశాలపై ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరం

- సందర్శించడం జిల్లా కలెక్టర్ హైమావతి
- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**జన సముద్రం న్యూస్ కోహెడ మే 25: ( కోహెడ ప్రసాదరావు)**



ప్రభుత్వ ఐటీఐ కుకునూరుపల్లి, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎ టి సి)లో అడ్మిషన్ల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరాలు నిర్వహించారు.

ప్రభుత్వ ఐటీఐ కుకునూరుపల్లి, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎ టి సి)లో 2026--27/28 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరాలు నిర్వహించబడుతున్నాయి.

సోమవారం జిల్లా కలెక్టర్ హైమవతి, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , అలాగే గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ ఆదేశాల మేరకు సిద్ధిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం వెలుపల ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అడ్మిషన్లపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత రిజిస్ట్రేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ప్రారంభించారు, అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న ఎమ్మార్వో కార్యాలయాలు, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం మరియు సిద్ధిపేట కలెక్టరేట్‌లో కూడా ఈ ఉచిత రిజిస్ట్రేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. ఈ శిబిరాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయి. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమకు సమీపంలోని ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి ఉచితంగా ఐ టి ఐ అడ్మిషన్ కొరకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.

మూడు రోజుల ప్రత్యేక క్యాంపుల అనంతరం కూడా ప్రభుత్వ ఐటీఐ కుకునూరుపల్లి కార్యాలయంలో అడ్మిషన్ ప్రక్రియ ముగిసే వరకు ఉచిత రిజిస్ట్రేషన్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. కార్యాలయ సమయాల్లో ఎప్పుడైనా వచ్చి నమోదు చేసుకోవచ్చు. విద్యార్థుల సౌకర్యార్థం శని, ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ప్రత్యేక క్యాంపులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి. వెంకట్ రమణ తెలిపారు.

ఐటీఐ విద్యార్థులకు నెలకు రూ.2,000 స్టైఫండ్, ఉచిత యూనిఫాం వంటి సదుపాయాలను అందించే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది, ఈ విషయాన్ని స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లేపల్లి ఐటీఐ లో జరిగిన సభలో తెలిపారని, త్వరలో ఈ సదుపాయాలు అమలులోకి వచ్చే అవకాశం ఉంది అన్నారు.

ప్రభుత్వ ఐటీఐ కుకునూరుపల్లిలో 2 ఐ టి ఐ కోర్సులు, మరియు ఏటీసీలో 6 కోర్సులు (అందులో 3 ఒక సంవత్సరం) ఉన్నట్లు తెలిపారు, ప్రభుత్వ ఐటీఐ కుకునూరుపల్లిలో చేరే విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణతో పాటు అప్రెంటిస్ అవకాశాలు, ప్రముఖ కంపెనీల్లో ఇండస్ట్రియల్ ట్రైనింగ్, అలాగే ప్రత్యక్షంగా పని నేర్చుకునే విధంగా ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఓ జే టి)- ( ఫైండ్స్ ఆన్ ఎక్స్ పీరియన్స్) కల్పించబడు తుంది.ఇప్పటికే ఇక్కడ శిక్షణ పూర్తి చేసిన పలువురు విద్యార్థులకు ఉద్యోగాలు మరియు అప్రెంటిస్ అవకాశాలు కూడా లభించాయి.

అందువల్ల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే ఉచిత రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరుతున్నాం. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను వినియోగించుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ విజ్ఞప్తి చేశారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమల్లోకి తేవాలి

**--హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం**

**జనసముద్రం న్యూస్, కోహెడ మే 25:(కోహెడ ప్రసాదరావు)**



న్యాయవాదులకు అవసరమైన రక్షణ చట్టాలను అమల్లోకి తేవాలని హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం కోరారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 23 న హైదరాబాద్ నగరంలో సీనియర్ న్యాయవాది కాజా మొయినుద్దీన్ దండుగుల చేతిలో హత్య గురి కావడం బాధాకరం అని, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిందితులను వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యావాదుల రక్షణ చట్టం అసెంబ్లీలో తీర్మానం పొందిన చట్టంగా కార్యరూపం దాల్చకపోవడం దారుణమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యావధుల రక్షణ చట్టం అమలుకు గెజిట్ విడుదల చేయాలనిఈ సందర్భంగా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యాల శ్రీనివాస్ రెడ్డి మురళి మోహన్ ఒగ్గొజు సదానందం కన్నోజు రామకృష్ణ జుమ్లాల్ నాయక్ బోయిని సురేష్ జే.కిరణ్ కుమార్ కొంకట శ్రీనివాస్ రవీందర్ బానోత్ శ్రీనివాస్ ఉప్పరపల్లి సంపత్ సుంకె రాజశేఖర్ అజయ్ న్. ప్రియా తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ధి సిరిపురం మధుకర్ మే 25, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పొగాకు బుచ్చిబాబు తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టి కొంతమేర చేసి అనివార్య కారణాలతో నిలిపివేయడం జరిగిందని, నిర్మాణ గడువును పొడిగిస్తూ అనుమతి పత్రం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం ఒర్రెగడ్డ ప్రాంతానికి చెందిన బర్ల సుగుణ తన భర్తకు చెందిన ఆస్తిని ఆయన మరణానంతరం పెద్ద కుమారుడు తన పేరిట మార్పు చేసుకునేందుకు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ క్రమంలో ఆస్తి మార్పిడిపై విచారణ జరిపి తమను రక్షించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ కు చెందిన సల్లూరి పోశమ్మ తన భర్త పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆయన మరణించారని అట్టి ఇంటిని తనకు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన మద్దెల గట్టయ్య తనకు గుడిపేట శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు అయిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బొల్లం సుజాత తాను ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఎల్ 1 జాబితాలో ఉండి ఫేజ్ 1, 2 జాబితాలో పేరు రాలేదని, ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ కు చెందిన గెరిక దుర్గ తాము పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇండ్లలో లక్కీ డ్రా పద్ధతిన ఇల్లు వచ్చిందని, సర్వే చేసి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ బి తన భర్త చనిపోయాడని, పిల్లల పోషణ కొరకు తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 91 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం,

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 25, 2026 : మంచిర్యాల**



జిల్లాలోని చెన్నూర్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఈసారి వరి పంట అంచనాలకు మించి అధిక దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయడం కోసం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం ద్వారా కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ధాన్యం నిల్వ కొరకు గోదాముల సౌకర్యం, హమాలీల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న లారీలకు 75 లారీలను అదనంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రాబోవు వారం రోజులలో రైతుల వద్ద నుండి ప్రతి గింజ కొనుగోలు చేసి ప్రభుత్వ నిర్దేశిత మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, రైతులు ఆలస్యం చేయకుండా వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు.

# బీబీనగర్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుకింగ్ కాంపిటీషన్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ గ్రామ పరిధిలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా మే 25 నుండి 30 తేదీ వరకు ఉమెన్స్ వీక్ లో భాగంగా సోమవారం రోజున హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధించి ఆమ్ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు హెచ్ బి టెస్టు స్క్రీనింగ్ చేయించడం అలాగే అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుకింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.కాంపిటీషన్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు హేమలత,భాగ్యలక్ష్మి,విజయలక్ష్మి,రజిత తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని జియాపల్లి తండలో లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మన్నే బాలరాజు ఆధ్వర్యంలో 20 లీటర్ల వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ మన్నే బాలరాజును సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమే శ్యామ్ మరియు తండ మాజీ ఉపసర్పంచ్ సంజీవ్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్,సాయినాథ్ గౌడ్,గ్రామ పెద్దలు వాల్యా నాయక్,మోతి రామ్ నాయక్,గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 26**

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని... బాల నగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు.. ఎస్టీపి ప్లాంట్లు.. నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్లు ,పార్కులు ,ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలనగర్ ఫ్లైఓవర్ ,కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు... ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని ..దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు... అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు .ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి.. అన్నది కేటీఆర్ ప్రజలకు చెప్పడం జరిగింది.. అలాగే గతంలో కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని ..ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని. భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని.. కష్ట కాలంలో పార్టీ కండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని.. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని .ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో.. ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు.. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు... ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే వివేక్ ,ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా. నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సెక్రెటరీలు,మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం......

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం.....**

**- రైతులు అధైర్య పడొద్దు**

**10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి.....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 25( జన సముద్రం న్యూస్):-**





రైతులు అధైర్య పడద్దని , ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సాపూర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఎం సి ఎస్ జగదీష్ ,డి ఎస్ ఓ నిత్యానంద్ తాహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామని

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికనపనిచేస్తున్నాయని పేర్కొన్నారు.రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ,లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.

ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలను రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి.....

**- జూన్ 2 న కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా....**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటన.....**

**కొల్చారం, మే 25( జనసముద్రం న్యూస్):-**





తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం( ఏ ఐ ఏ డబ్ల్యూ ఏ )ఆధ్వర్యంలో ఈ రోజు న కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి ,వెంకటాపూర్,కొంగోడు తో పాటు వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు అమలు చేస్తున్న రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానం వలన కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఫోటో రాకపోవడం వలన కొద్దీ మంది కూలీలు పౌడర్ డబ్బాలను వెంట తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందనిఅన్నారు.గ్రామాల్లో పని ప్రదేశాల్లో టెంట్, వాటర్, మెడికల్ కిట్ సౌకర్యం లేదని అన్నారు, పని చేసినప్పటికి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఎండలో పని చేస్తున్న కూలీలకు చేతులకు బొబ్బలు వస్తున్నాయని అన్నారు.ప్రతి వారం కూలీలకు డబ్బులు రాకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని చట్టంలో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కఠినమైన విధానాల వలన పనికి హాజరయ్యే కూలీల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుందని అన్నారు.పని ప్రదేశాలను అధికారులు సందర్శించడం లేదని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయించడంలో కీలకంగా ఉన్న మెట్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి పని కల్పించాలని డిమాండ్ చేశారు.గడ్డపార, గంపలు, పారలు ఉచితంగా పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతం వెళ్లి పని చేస్తే రవాణా చార్జీలు చెల్లించాలని చట్టంలో ఉందని అన్నారు.పాత పద్ధతిలోనే నరేగా ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో మౌళిక సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన, గ్రామాల్లో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలీలపై ఉందని అన్నారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి కూలీలను పనికి దూరం చేస్తుందని అన్నారు. దీన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఉపాధి హామీ పథకంలో వస్తున్న సమస్యలు పరిష్కారం చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, రెండు సార్లు ఫోటో క్యాప్చర్విధానాన్ని రద్దు చేయాలని, పని ప్రదేశంలో టెంట్, వాటర్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణి చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 2 వ తేదీన కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసు,వివిధ గ్రామాల ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజి పనులకు శ్రీకారం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



గట్టు ఇప్పలపల్లి గ్రామ లో 04వార్డులో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన. గ్రామ సర్పంచ్. జినుకుంట్ల చంద్రశేఖర్.పారిశుద్ధ్యనికి. మొదటి ప్రాధాన్యత. ఇస్తానని. దోమలు ఈగలు రాకుండా. ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్. మొదటగా 04 వార్డులో అండర్ డ్రైనేజీ చేస్తానని.చెప్పిన మాట. ప్రకారం సోమవారం అండర్ డ్రైనేజీ.పనులను ప్రారంభించారు.అవార్డు ప్రజలు సంతోషంవ్యక్తం చేశారు గ్రామం మొత్తం పరిశు భ్రంగా ఉండాలని నా యొక్క.ఉద్దేశం.నా లక్ష్యం.అని తెలిపారు.ఈ కార్యక్రమంలో . సెక్రెటరీ.వజిత్ గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్. ఉప సర్పంచ్.అనితవిజయ్.కొండమోని రాజశేఖర్. దుబ్బ మల్లేష్. శెట్టి రాజశేఖర్.జోల మంజుల. కోల శ్రీను.ఎంగి వెంకటమ్మరాజు..మొకురాల అశోక్ గౌడ్. కొమ్ము సురేష్. గ్రామ పెద్దలు. గుంద్రాతి జంగయ్య. ముత్యాలు.కళ్యాణ్కర్ లక్ష్మణరావు. దేశముని ఈదమయ్య. బక్కులు.నారాయణ. తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల ప్రజా పాలన-

**ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళల వారోత్సవాలు....**

**కొల్చారం,మే 25( జనసముద్రం న్యూస్):-**



మండల కేంద్రమైన కొల్చారంలో 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం మహిళల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కొల్చారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కిశోర బాలికలకు, తల్లులకు పోషకాహారం గురించి అవగాహన ల్పించారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్ టెస్టుల గురించి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చు తో అధిక పోషక విలువలు కల ఆహారపదార్థాలను తయారు చేసి వారికి చూపించుట జరిగింది. ఇందులో హెల్త్ సిబ్బంది హెల్త్ సూపెర్వైసోర్ మార్త , సెర్ఫ్ , ఐసిడిఎస్ సువర్వైసోర్ . జయంతి, అంగన్వాడీ టీచర్స్, ఉమెన్స్ హబ్ కవిత, తల్లులు, కిషోర బాలికలు, ఆశ, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

# రైతు పక్షాన బీజేపీ పోరాటం

**నాయకులకు ఘన స్వాగతం పలికిన ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**



శామీర్ పేట్:-"రైతు గోస - బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు,బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్,మెదక్ ఎంపి రఘునందన్ రావు,పాయల్ శంకర్,రామారావు పవర్,పైడి రాకేష్ రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ గుప్త,కాటిపల్లి వెంకటరమణా రెడ్డి,పాల్వాయి హరిబాబు,ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ల పర్యటన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శామీర్ పేట్ లో స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ప్రస్తుతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటోందని,ముఖ్యంగా వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు."రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే సంకల్పంతో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షాన నిలుస్తుందని,రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరం......





**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 25( జనసముద్రం న్యూస్):-**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లపై హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా,ఆర్ బీ శాఖ అధికారి వేణు,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు ,జాతీయ రహదారి అధికారులు ,రవాణా శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషన్లు ,పాల్గొన్నారు.

# పేదల గ్రామీణ సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కరపత్రాలు విడుదల



**జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కండ్లే శ్రవణ్ కుమార్**

మే 25 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పోడు భూములు సాగు చేస్తున్న పేదలకు హక్కు పత్రాలు ఇచ్చేంతవరకు గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య మాట్లాడుతూ ఈ పోరాటం ఆగదని హైదరాబాదులోని ఇంద్ర పార్కులు జరిగే భారీ బహిరంగ సభకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన పేదలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల నోరు కొట్టి బడా భూస్వాములకు బడ పెట్టుబడుదారులకు సేవ చేస్తున్నాయని పర్యావరణ పరిరక్షణ పేరుతో అడవులు సంరక్షణ పేరుతో హరితహారం పేరుతో గిరిజన భూముల్లో మొక్కలు నాటడం కందకాలు తవ్వడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గిరిజన చట్టం1/70 గిరిజన చట్టం ప్రకారం 2006 నాటి అటవీ హక్కుల చట్టం గానీ ఏమి అమలకు నోచుకోవడం లేదని వారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య జిల్లా కార్యదర్శి చందం రాజమౌళి ప్రధాన కార్యదర్శి వేముల నరసయ్య నిర్మల్ జిల్లా కార్యదర్శి దుర్గ

# అశ్వాపురంలో ఇసుక సంక్షోభం...

- ఇందిరమ్మ ఇండ్లకు అడ్డంకిగా మారిన ఇసుక కొరత.
- వర్షాలు ముంచుకొస్తుండగా నిర్మాణాలు నిలిచిపోయి లబోదిబోమంటున్న లబ్ధిదారులు.
- స్టాక్ పాయింట్లు, టోకెన్ విధానం పునరుద్ధరణకు ప్రజల డిమాండ్.
- ఇసుక కొరత తీర్చాలని కలెక్టర్ దృష్టికి నివేదికలు పంపిన రెవెన్యూ--హౌసింగ్ శాఖలు.
- అనుమతల పేరుతో తీవ్ర జాప్యం . ట్రాక్టర్ల ద్వారా ఇసుక అందించాలని ప్రజల డిమాండ్.
- ప్రభుత్వ లక్ష్యాలు ప్రాధాన్యతలు నెరవేర్చే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించిన స్థానిక ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశ్వాపురం మండలం మే 25:**
అశ్వాపురం మండలంలో ఇసుక కొరత తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వ ఇసుక అందుబాటులో లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నెమ్మదించగా, మరోవైపు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో ఇసుక కొరత మరింత ఆందోళన కలిగిస్తోంది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో అధికారికంగా చిన్న మొత్తాల్లో అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక సరఫరా వ్యవస్థ లేకపోవడంతో పేద ప్రజలు, ఇంటి నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న మొత్తంలో ఇసుక అవసరమయ్యే సామాన్యులకు





ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యవస్థ ఉపయోగపడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాంనగర్ బట్టీల గుంపులో నడుస్తున్న గిరిజన ఇసుక సొసైటీల ద్వారా ప్రధానంగా లారీలకే ఇసుక సరఫరా జరుగుతుండటంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకెళ్లే అవకాశం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

"టోకెన్ విధానం మళ్లీ తీసుకురండి"
గతంలో అమలులో ఉన్న ఆఫ్‌లైన్ టోకెన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తక్కువ ఖర్చుతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.పంచాయతీ తీర్మానాల ద్వారా గోదావరి పరివాహక ప్రాంతాల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక ప్రజలకు అందించే విధానాన్ని ప్రభుత్వం అనుమతించాలని పలువురు సర్పంచులు కోరుతున్నారు. పంచాయతీల ఆధ్వర్యంలో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేస్తే ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

"అధికారుల నివేదికలు -- కలెక్టర్ దృష్టికి సమస్య"
హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు మాట్లాడుతూ అశ్వాపురం మండలంలో ఇసుక కొరత ఉన్న విషయం వాస్తవమేనని తెలిపారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వానికి సంయుక్త నివేదిక పంపినట్లు వెల్లడించారు.
చింతిర్యాల గోదావరి ఇసుక రేవు నుంచి ఇసుక సరఫరా చేసే అవకాశాలపై నివేదిక సమర్పించినట్లు అధికారులు తెలిపారు. స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయడం, ట్రాక్టర్ల ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ మోడ్‌లో ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వడం వంటి అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ఇసుక అవసరాలపై సమగ్ర నివేదికలు తయారు చేశామని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మరియు త్వరలో నిర్మాణం చేపట్టబోయే ఇండ్ల పురోగతిపై సమగ్ర నివేదికలు జిల్లా కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి నివేదిక అందించామని ఇసుక కొరత త్వరగా పరిష్కరించాలని నివేదిక ఇవ్వడం జరిగిందని హౌసింగ్ శాఖ అధికారులు తెలిపారు.

"ప్రజలకు ఉచిత ఇసుక అందించడమే ప్రభుత్వ లక్ష్యం"
ప్రభుత్వం పేదలకు ఉచిత ఇసుక అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని అధికారులు స్పష్టం చేశారు. లోడింగ్ ఛార్జీలు మాత్రమే తీసుకుని ఇసుక సరఫరా చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ, మైనింగ్ శాఖల దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు వెల్లడించారు.
ఇసుక కొరత కారణంగా గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు చేరుతున్నాయి. ప్రజలు, సర్పంచులు, లబ్ధిదారులు నేరుగా కలెక్టర్‌ను కలిసి ఇసుక సమస్య పరిష్కరించాలని వినతిపత్రాలు అందిస్తున్నారు.

"వర్షాల ముందే చర్యలు తీసుకోవాలి"
వర్షాకాలం ప్రారంభమయ్యే ముందు గోదావరిలో లభ్యమయ్యే సహజ వనరులను వినియోగించి ప్రజలకు తక్కువ ధరకే ఇసుక అందించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్టాక్ పాయింట్లు, టోకెన్ విధానం, ట్రాక్టర్ రవాణా అనుమతులు వంటి మార్గాల ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అధికారులు అనుమతుల పేరుతో తీవ్ర జాప్యం చేస్తుండడంతో ఇసుక ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని మరోపక్క జూన్ మాసంలో వర్షాలు పడే అవకాశం ఉండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్న సమయాన్ని కాలయాపన చేయకుండా వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఇసుక ఏర్పాటుకు ముమ్మరంగా అనుమతులు మంజూరు చేసి అశ్వాపురం మండలంలో ఇసుక కొరత తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# మెట్‌పల్లి 3వ వార్డులో అగ్ని ప్రమాదం..

## అప్రమత్తమైన కౌన్సిలర్

**జన సముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం మహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి మే 25:**



మెట్‌పల్లి పట్టణంలోని 3వ వార్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి స్థానికులను భయాందోళనకు గురిచేశాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, వెంటనే స్పందించి ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. మంటల తీవ్రతను గమనించిన ఆయన, వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అయితే, అక్కడ ఫైర్ ఇంజన్ అందుబాటులో లేదని తెలియడంతో నరేష్ ఏమాత్రం ఆలస్యం చేయలేదు. ప్రమాదం మరింత విస్తరించకుండా ఉండేందుకు తనవంతు ప్రయత్నంగా వెంటనే వాటర్ ట్యాంకర్లను తెప్పించారు. స్థానికుల సహకారంతో స్వయంగా మంటలను ఆర్పివేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కౌన్సిలర్ నరేష్ చూపిన ఈ చొరవను, అప్రమత్తతను స్థానికులు అభినందించారు. ప్రమాద సమయంలో ప్రజల పక్షాన నిలిచి తక్షణ సహాయం అందించిన కౌన్సిలర్ తీరుపై స్థానికుల్లో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# వేగంగా అన్లోడింగ్ చేయాలి....

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 25( జన సముద్రం న్యూస్):-**





అత్యంత వేగంగా ధాన్యం అన్లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం శివంపేట మండలం దొంతి గ్రామంలోని కామాక్షి బాయిల్డ్ రైస్ మిల్లు ను సివిల్ సప్లై అధికారులతో కలిసి అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అత్యంత వేగంగా అన్లోడింగ్ ప్రక్రియ జరపాలన్నారు. హమాలీ, రవాణాను సమకూర్చుకొని వేగంగా జరపాలన్నారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, జగదీష్ తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలి....

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 25( జన సముద్రం న్యూస్):-**
జిల్లాలో మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిఘా , నియంత్రణపై సమీక్ష సమావేశంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూయువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశించారు.జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలు ఇతర నిషేధిత పదార్థాల అక్రమ





రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.
జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు ప్రజల సహకారంతో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.
మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి కలిగే నష్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, మత్తు పదార్థాల నియంత్రణ అధికారి చంద్రకళ,డి ఎస్పీ లు ,పోలీసు, ఎక్సైజ్, విద్య, రవాణా ,వైద్య ,ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి....

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 25( జనసముద్రం న్యూస్):-**





ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 120 పిర్యాదులు స్వీకరించారు.అందులో భూ భారతి 38, పెన్షన్ 19, ఇందిరమ్మ ఇండ్లు కోసం 17, ఇతర 46 మొత్తం 120 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజావాణి శాశ్వతంగా దరఖాస్తులను పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.
సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారులకు 13 కౌంటర్లు ఏర్పాటు చేసి శాఖల వారిగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 25, 2026:**
మహిళ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాలలో పోషకాహార అవగాహన, ఎగ్జిబిషన్ కార్యక్రమాలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.





చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు, పోషకాహార వంటకాలు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం, జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి పాటించవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు.అనంతరం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ చేయించారు. తల్లితండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# సర్పంచ్ లింగయ్య గారిని పరామర్శించిన యాదవ సంఘం

## అధ్యక్షుడు వార్డ్ కౌన్సిలర్ జక్కుల మల్లయ్య

**జనసముద్రం న్యూస్ మే 25సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



కొద్ది రోజుల క్రితం మన సర్పంచ్ గవిని లింగయ్య గారికి కాలు విరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ కౌన్సిలర్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లయ్య యాదవ్ గారు , మాజీ కౌన్సిలర్ శ్రీ శం బయ్య యాదవ్ గారు,శ్రీ నాగరాజు గారు,శ్రీ నాగరాజు గారు, ఈరోజు ఉదయం సర్పంచ్ శ్రీ గవిని లింగస్వామి గారి నివాసానికి విచ్చేసినారు
అలాగే వారితో పాటు, శ్రీ దుగ్గి నరసింహారావు గారు, శ్రీ ఎల్లవుల గురుమూర్తి గారు, శ్రీ ముక్కెర్ల మట్టయ్య గారు, జీ నాగరాజు జక్కుల జయరాం గారు కూడా విచ్చేసి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మీడియేషన్ న్యాయవాది మల్లారెడ్డి కి గుర్తింపు ధ్రువపత్రం

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 25**
మహబూబాద్ జిల్లా లో
మధ్య వర్తిత్వం ద్వారా 10 కేసులను పరిష్కరించిన నేపథ్యంలో మహబూబాబాద్ మీడియేషన్ న్యాయవాది వై. చెన్న మల్లారెడ్డి కి సుప్రీం కోర్టు మీడియేషన్ మరియు కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ గుర్తింపు ధ్రువపత్రం జారీ చేసింది. 10 కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన తరువాతే మధ్యవర్తిత్వ న్యాయవాదికి ఈ పత్రాన్ని జారీ చేస్తారు. ఈ ఘనత సాధించిన మల్లారెడ్డి కి సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొహమ్మద్



అబ్దుల్ రఫీ ధ్రువీకరణ పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వము లేదా లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీమార్గంలో పరిష్కరించబడినట్లయితే ఇరుపక్షాలు కేసు గెలిచినట్లేనని ఈ విధంగా రాజీ దిశగా ఇరుపక్షాలని ప్రోత్సహించటంలో శిక్షణ పొందిన మధ్యవర్తు లు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మధ్యవర్తిత్వ న్యాయవాదులు మల్లారెడ్డి, బి కృష్ణ, బి. శ్రీనివాస్, టి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## నేడు కోర్టుకు హాజరైన సిపిఐ కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి నేతలు


**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే25**



నాడు మాజీ ఎమ్మెల్యే ఇంటి పై పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన రాజస్థాన్ వలస కార్మికుడు మరియు ముదుపు గల్ కార్మికుడు మరణిస్తే న్యాయం చేయాలని అడిగితే మాజీ ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టించాడని ఈ సందర్భంగా నేడుకోర్టుకు హాజరవడం జరిగింది వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కోర్టుకు హాజరైన వారిలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ తండ సందీప్ కొత్త హేమంత్ ఇంద్రారెడ్డి రంగయ్య పెద్దులు చంద్ర మౌళి, మధు, రాందాసు, రాజు, యాకన్న కోర్టుకు హాజరైనారు

# కార్పొరేట్ విద్య వెరీ కాస్ట్లీ గురూ..!

మే 25 పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్




ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జూన్ నెలలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం ప్రవేశాలను కార్పొరేట్ విద్యాసంస్థలు స్కూల్స్, కాలేజీలు అనే తేడా లేకుండాక్యాష్‌చేసుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కార్పొరేట్ విద్య సామాన్య ప్రజలకు భారంగా మారుతోంది. ప్రతి సంవత్సరం స్కూల్, కాలేజీల ఫీజులు పెరుగుతూ ఉండటంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బస్ ఛార్జీలు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పిల్లలకు మంచి విద్య అందించాలనే ఆశతో అప్పులు చేసి అయినా కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నామని, కానీ ఫీజుల భారం రోజురోజుకు పెరుగుతోందని పలువురు పేర్కొన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగుపడితే కార్పొరేట్ విద్యపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.
అధిక ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లక్షల్లో ఖర్చులు పెట్టి చదివిస్తున్న చదువు పూర్తయిన తర్వాత సరైన జాబ్ లు లేక కొందరు ఇబ్బంది పడుతుంటే జీతాలు పది నుంచి 15 వేలకే పరిమితం అవుతున్నాయని కొందరు విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలో "క్లీన్ స్వీప్" కార్యక్రమం

ఎమ్మిగనూరు జనసముద్రం న్యూస్ ప్రతినిధి మే 25



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెంకటాపురం కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రధాన రహదారులు, కాలువలు, డ్రైనేజీలు మరియు పరిసర ప్రాంతాలను శు భ్రపరిచారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పారిశుధ్య సిబ్బంది, యువత మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. "పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది" అని అధికారులు పేర్కొన్నారు.
ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. కాలనీలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.
అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తే గ్రామాలు, కాలనీలు మరింత పరిశుభ్రంగా మారతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రామీణ వైద్యుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శివ కుమార్ హర్షం తెలిపిన కొమరా...




ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 25:

డాక్టర్ బి సి రాయ్ గ్రామీణ వైద్యుల రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒంటిమిట్టకు చెందిన డాక్టర్ జి .శివకుమార్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య తమ హర్షం తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడైన డాక్టర్ జి శివకుమార్ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోనూ తదుపరి ఆంధ్ర ప్రదేశ్ లోనూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యుల న్యాయమైన సమస్యల పరిష్కారం పట్ల ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇటు నూతన ఆంధ్ర రాష్ట్రంలోనూ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే విషయంలో తమ స్థాయిలో విశేష కృషి చేయడం జరిగిందని వెంకట నరసయ్య అన్నారు. గ్రామీణ వైద్యుల న్యాయమైన కోర్కెల సాధన కోసం అనేక మార్లు చేపట్టిన అనేక కార్యక్రమాల్లో డాక్టర్ శివకుమార్ ప్రత్యేక భూమిక నిర్వహించారని తెలిపారు. వైద్య పరంగా జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తాను తెలుసుకున్న విషయాలను గ్రామీణ వైద్యులకు చేరవేయడంలో డాక్టర్ శివ ఎప్పటికప్పుడు ముందు వరుసలో ఉంటున్నారని కొమరా ప్రసించించారు. ఏ రోగానికి ఎక్కడ మంచి వైద్యం లభిస్తుందో డాక్టర్ శివకుమార్ క్షుణ్ణంగా తెలుసుకొని ప్రజలకు ఉచిత సలహాలు ఇవ్వడంలో ముందంజలో ఉన్నారని వెంకట నరసయ్య ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో డాక్టర్ శివకుమార్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా చేస్తున్న ఈ సేవలపట్ల ముఖ్యంగా కడప జిల్లాలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యులలో ఒక స్థానం డాక్టర్ శివ కుమార్ నిలుపుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర గ్రామీణ వైద్యుల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన డాక్టర్ శివకుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా డాక్టర్ శివకుమార్ తమ సేవలు అందిస్తారని , కొమరా ఆశ భవాని వ్యక్తం చేశారు.

# 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాల చేర్పించాలి- ఎంఈఓ బ్రహ్మయ్య

ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 25:




5 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం మరియు ప్రైవేట్ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులను మోటివేట్ చేసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని కొండ మాచుపల్లి, అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన బడి పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, సమరూప దుస్తులు, బెల్టు, షూ, డిక్షనరీలు మొదలగు సామాగ్రి తో పాటు విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా సంపూర్ణమైన ఆహారాన్ని అందించడం జరుగుతున్నదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జరిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. డ్వాక్రా మహిళ మస్తాన్ బి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన కొనసాగించడం జరుగుతుందని, తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి జేఈఈ పూర్తి చేశారని ఆమె అన్నారు. పిల్లల చదువు కోసం డ్వాక్రా ద్వారా రుణాలు కూడా అందించడం జరుగుతుందని అది కూడా 25 పైసలు వడ్డీతోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు మండల వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాటర్‌షెడ్ సభ్యులకు ఆర్గానిక్ వ్యవసాయంపై శిక్షణ

## -ప్రకృతి వ్యవసాయం, వాటర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన.

కుందుర్పి, మే 25, జన సముద్రం న్యూస్):

మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామ వాటర్‌షెడ్ ప్రాజెక్టులో భాగంగా రైతులు, కమిటీ సభ్యులకుశిక్షణాకార్యక్రమంఆదివారంవిజయవంతంగా ముగిసింది.
ఈనెల 22, 23 ,24,తేదీల్లో కర్ణాటక రాష్ట్రంలోని మాండ్యా, టిప్టూర్ పట్టణాల్లోని ఆర్గానిక్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ శిక్షణా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
బిఎఐఎపి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మాయదార్లపల్లి వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు, స్థానిక రైతులు, ఏపీఎంఏ ఎకాలజీ సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు.
శిక్షణలో చర్చించిన అంశాలు: ను సభ్యులు విలేకరులకు తెలిపారు.
ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రసాయన ఎరువులు లేకుండా అధిక దిగుబడి సాధించే పద్ధతులను







తెలిపారు.
వాటర్ మేనేజ్‌మెంట్ వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు పద్ధతులు నిశితంగా వివరించారు.
పశు సంపద పెంపకం: ఆర్గానిక్ పద్ధతుల్లో పశు సంరక్షణ, జీవామృతం తయారీ
మిల్లెట్ పంటలు సజ్జ, కొర్ర, అరిక, ఊదలు వంటి మిల్లెట్ పంటల సాగు విధానాలు, మార్కెటింగ్ అంశాలు పైన అవగాహన కల్పించారు.
ఈ శిక్షణకు హాజరైన రైతులకు ఆర్గానిక్ ఆహార వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై నిపుణులు అవగాహన కల్పించారు.
రసాయన రహిత వ్యవసాయం ద్వారా భూసారం పెంచుకోవచ్చని,ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు.
వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు శిక్షణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నేర్చుకున్న విషయాలను తమ పొలాల్లో అమలు చేస్తామని తెలిపారు.

# కాలం చెల్లిన కరెంటు స్తంభాలతో కాలయాపన

## ప్రమాదాలకు నిలయంగా పెద్దగరువుచిన్నగరువు పుంత రోడ్



భీమవరం మే 25 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం పెద్దగరువు నుంచి చిన్నగరువు వెళ్లే పుంత రోడ్‌లో ఉన్న పాత కరెంటు స్తంభాలు ప్రజలకు



భయాందోళన కలిగిస్తున్నాయి. చాలా సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
కొన్ని స్తంభాలు వంగిపోవడంతో పాటు సిమెంట్ ఊడిపడి బీటలు బారి ఇనుప రాడ్లు బయటకు కనిపిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. స్తంభానికి స్తంభానికి ఉండాల్సిన దూరం దాటి నిబంధనలకు విరుద్ధంగా ప్రోటోకాల్ విదనం పక్కన పెట్టి కరెంట్ స్తంభాల పాతడంతో ఇటువంటి ప్రమాదాలకు సాంకేతంఅని స్థానికుల ఆరోపిస్తున్నారు. గాలి, వర్షం సమయంలో ఈ స్తంభాలు ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, రైతులు ఈ రహదారిని నిత్యం ఉపయోగిస్తున్నందున ప్రమాదం ముప్పు మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కాలం చెల్లిన కరెంటు స్తంభాలను తొలగించి వాటి స్థానం లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా హైబ్రీడ్ డిజిటల్ మహానాడును విజయవంతం చేద్దాం :పొత్తూరి రామరాజు







నరసాపురం మే 25 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

ఈ నెల 27, 28 తేదీలలో జరగబోయే మహానాడు కార్యక్రమం ఏర్పాట్ల నిమిత్తం నరసాపురం పట్టణ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్"లు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ మహానాడు కార్యక్రమాల పరిశీలకులు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దాసరి చంద్రశేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు చంద్రశేషు ని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, "హైబ్రీడ్ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలి. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా మహానాడు నిలవాలి" అని పేర్కొన్నారు.
అలాగే 27, 28 తేదీలలో జరగబోయే మహానాడు కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్, ప్రతి నాయకుడు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
28వ తేదీన అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని రామరాజు పిలుపునిచ్చారు.
మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, సీనియర్ నాయకులు సంకు భాస్కర్ నాయుడు, షేక్ హుస్సేన్, గునిశెట్టి సత్యనారాయణ,తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, దొంగ పద్మారావు, పెంద్ర శ్రీను, ఉద్దగిరి అచ్యుతరామయ్య, తిరుమానిగోవిందరాజు,కొల్లాబత్తుల నరసింహారావు, మావూరి ఆనంద్‌కుమార్, జక్కం దుర్గా నాగేశ్వరావు, అధికారి కిరణ్, తెన్నేటి డేవిడ్ బ్రైనార్డ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి తోడ్పడండి- :డాక్టర్ షేక్ మహబూబ్ వలి

మార్కాపురం, మే 25 ,(జన సముద్రం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా పార్టీలో చేరిన షేక్ మొహమ్మద్ అనీస్, దూదేకుల జాకీర్ భాష, బేతం లక్ష్మయ్య, సయ్యద్ మౌలాలి లకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా డాక్టర్ మహబూబ్ వలి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో భారీ ఎత్తున ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధితోపాటుసోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.
2014కు ముందు కాంగ్రెస్ పాలనలో నిత్యావసర ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేవని,



ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించేదని గుర్తుచేశారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వ పాలనలో పేద ప్రజల జీవనం దుర్భరంగా మారిందని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ సహా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులపై భారం తగ్గేలా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు.

## పిజిఆర్ఎస్ కు రెండు అర్జీలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 25 / జనసముద్రం న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం రామచంద్రపురం గ్రామానికి చెందిన కొమ్ముల వెంకటరత్నం తమ భూమి రీసర్వే నిర్వహించవలసిందిగా కోరగా, వంగలపూడి గ్రామానికి చెందిన దొండపూడి గోపాలరావు తమ ఇంటి ప్రక్కన గల ఫర్నిచర్ వర్క్ షాప్ నందు వెలువడే శబ్దాలు, వాటి వ్యర్ధాల ద్వారా ఊపిరి సంబంధిత వ్యాధులు కలుగుతున్నాయని అలాగే వారే నివాస స్థలాన్ని ఆక్రమిస్తున్నారని కోరుతూ అర్జీలను అందించినట్లు భారతి తెలిపారు.

## డిజిటల్ మహానాడును విజయవంతం చేయండి..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 25**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్, పసుపు సైన్యం రథ సారధి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్స్ నందు డిజిటల్ వేదికగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పసుపు శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 27,28 తేదీల్లో జరిగే ఈ మహానాడు కార్యక్రమంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**క్లస్టర్స్ వారీగా మహానాడు జరిగే ప్రాంగణాల వివరాలు..**
మాచర్ల మండల పరిధిలో విజయపురి క్లస్టర్ -001 కి సంబంధించి డిజిటల్ మహానాడు మాతా సరోవర్ రెసిడెన్సీ, రూరల్ క్లస్టర్-002 సంబంధించి పట్టణంలోని BSR కళ్యాణ మండపం నందు, మాచర్ల పట్టణ పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ టౌన్ క్లస్టర్-003 కు సంబంధించి ప్రత్తిప్యాక్టరీలోని శ్రీనివాస కళ్యాణ మండపం, టౌన్ క్లస్టర్ 004 కు సంబంధించి శ్రీ రామా టాకీస్ నందు, వెల్దుర్తి క్లస్టర్ 005 కు సంబంధించి టీటీడీ కళ్యాణ మండపం, దుర్గి మండలం పరిధిలోని రెండు క్లస్టర్స్ గానూ దుర్గి క్లస్టర్ -006 కు సంబంధించి సత్యసాయి కళ్యాణ మండపం, దుర్గి -007 సంబంధించి కోలగుట్ల గ్రామంలోని శ్రీ చంద్రమౌళేశ్వరరావు గారి కళ్యాణ మండపం నందు, రెంటచింతల మండల పరిధిలోని క్లస్టర్- 008 సంబంధించి మొదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపం నందు, కారంపూడి మండల పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ ఒప్పిచర్ల క్లస్టర్-009 సంబంధించి స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం, కారంపూడి క్లస్టర్-010 కు సంబంధించి శ్రీ పద్మావతి శ్రీనివాస కన్వెన్షన్ నందు డిజిటల్ మహానాడు కార్యక్రమాల నిర్వహణకు శ్రేణులు సిద్ధం చేస్తున్నాయి.

## న్యూఢిల్లీలో 'వికసిత్ భారత్ ఏ2047' జాతీయ వర్క్‌షాప్‌లో
## పాల్గొన్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్ గుల్మోహర్ హాల్‌లో నేషన్ ఫస్ట్ పాలసీ రీసెర్చ్ అండ్ చేంజ్ (చీఫ్రీ=జ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 'వికసిత్ భారత్ ఏ2047లో భాగంగా ఆరోగ్య మరియు విద్యా సంస్కరణల పురోగతి' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కనిగిరి శాసనసభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, ఎచ్చెర్ల శాసనసభ్యులుఈశ్వరరావు,రంపచోడవరంశాసనసభ్యురాలు శిరీష దేవి, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా. విజయశ్రీ లు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆర్థిక రక్షణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతంపై ప్రత్యేక సెషన్లు




నిర్వహించారు. అలాగే జాతీయ విద్యా విధానం (NEP-2020) అమలు, అంతర్జాతీయ ఉత్తమ విధానాలు,క్షేత్రస్థాయిలోవిద్యా ప్రమాణాల మెరుగుదలపై అవగాహన కల్పించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో ఆరోగ్య, విద్య రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని వక్తలు పేర్కొన్నారు.

## ద్వారకా తిరుమల దేవస్థానం చైర్మన్‌ను పరామర్శించిన బోర్డు సభ్యులు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎస్.వి. సుధాకర్ రావు ఇటీవల కాలి శస్త్రచికిత్స చేయించుకున్నారు.
ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునేందుకు దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీమతి కంపసాటి నాగ సీత రామకృష్ణ మరియు కడియం సత్యవతి మైలవరంలోని ఆయన నివాసానికి వెళ్లి చైర్మన్‌ను కలిసి పరామర్శించారు.
శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం ఎలా ఉందని



ఆరా తీశారు. ఆయనత్వరగా కోలుకుని, పూర్వస్థితికిచేరు కోవాలని, తిరిగి స్వామి వారి సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు.


## వెదుళ్ళమ్మ జాతరలో ఉచిత వైద్య శిబిరం




**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 25/ జనసముద్రం న్యూస్ :** స్థానిక చినకొండేపూడి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మాతృశ్రీ వెదుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో 'సాయి డయాగ్నోస్టిక్ సెంటర్' వారిచే ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో భక్తులకు ఉచితంగా బీపీ, షుగర్ మరియు వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సేవలను భక్తులందరూ వినియోగించుకోవాలని వీరబాబు కోరారు.
ఈ కార్యక్రమంపై గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిల్లల మెదళ్లను బానిసలుగా కాదు ఆలోచించే నాయకులుగా తీర్చిదిద్దే భారతీయ
## కృత్రిమ మేధస్సు వేదిక మైవిజ్ ఏఐ

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, మే:25**
భారతదేశంలో కృత్రిమ మేధస్సు విద్యా రంగాన్ని వేగంగా మార్చేస్తున్న ఈ కాలంలోడ "ఏఐ పిల్లల ఆలోచనా శక్తిని బలహీనపరుస్తోందా?" అనే ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా సాధారణ ఏఐ సాధనాలు విద్యార్థుల్లో స్వయంగా ఆలోచించే అలవాటును తగ్గించి, సిద్ధంగా సమాధానాలు పొందే సంస్కృతిని పెంచుతున్నాయనే ఆందోళనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో పెరుగుతున్నాయి.
ఇలాంటి సమయంలో భారతీయ విద్యా విధానానికి అనుగుణంగా, పిల్లల మేధో వికాసాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందిన "మైవిజ్ ఏఐ" ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును పొందుతోంది.
హైదరాబాద్‌కు చెందిన వైవ ఐటీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన ఈ వినూత్న వేదికను దేశంలోనే తొలి "కాగ్నిటివ్ ఏఐ లెర్నింగ్ కంపానియన్"గా పరిచయం చేస్తున్నారు. ముఖ్యంగా 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ఈ వ్యవస్థడ పిల్లలకు కేవలం సమాధానాలు చెప్పడం కాకుండా, "ఎందుకు?", "ఎలా?", "ఇంకో పరిష్కారం ఏమిటి?" అనే కోణాల్లో ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించేలా రూపొందించబడింది.
సంస్థ సీఈఓ అనిల్ కుమార్ మాట్లాడుతూడ "ఏఐ పిల్లల మెదడును భర్తీ చేయకూడదు. వారి ఆలోచనా శక్తిని పెంచే సాధనంగా మారాలి" అని తెలిపారు. సంప్రదాయ ఏఐ ట్యూటర్ విధానానికి భిన్నంగా, పిల్లల్లో విశ్లేషణా శక్తి, సమస్య పరిష్కరణ నైపుణ్యాలు,సృజనాత్మక ఆలోచన పెంపొందించడమే ఈ వేదిక ముఖ్య లక్ష్యమని చెప్పారు.
ఇటీవల ప్రపంచవ్యాప్తంగా కొన్ని ఏఐ సహచర యాప్‌ల కారణంగా పిల్లల్లో భావోద్వేగ ఆధారపడటం,ఒంటరితనం,మానసిక అసమతౌల్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని అంతర్జాతీయ ఘటనలు తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేశాయి. పిల్లలు ఏఐతో అధిక సమయం గడపడం వల్ల నిజమైన మానవ సంబంధాలు తగ్గిపోవడం, స్వయంగా ఆలోచించే అలవాటు బలహీనపడటం, ప్రమాదకర సంభాషణలకు గురయ్యే అవకాశం



పెరగడం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయి.
ఈ నేపథ్యంలో "మైవిజ్ ఏఐ"ను పూర్తిగా పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకుని రూపొందించారు.
విద్యకు సంబంధించిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు అందించేలా ప్రత్యేక భద్రతా నిర్మాణాన్ని అమలు చేశారు. హానికరమైన సంభాషణలు, ప్రమాదకర అంశాలు, స్వీయహానికర ప్రశ్నలు వంటి విషయాలను పిల్లలు చూడటానికి ప్రయత్నించిన వెంటనే తల్లిదండ్రులకు హెచ్చరికలు వెళ్లే విధంగా అత్యాధునిక భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేశారు.
ప్రత్యేకంగా తల్లిదండ్రుల నియంత్రణ వ్యవస్థ ద్వారా పిల్లలు ఎంతసేపు చదువుతున్నారు, ఏ అంశాల్లో బలహీనంగా ఉన్నారు, ఏ నైపుణ్యాల్లో మెరుగుదల చూపుతున్నారు వంటి పూర్తి అధ్యయన విశ్లేషణలు అందుబాటులో ఉంటాయి. అలాగే పిల్లల భావోద్వేగ స్థితిని విశ్లేషించే ప్రత్యేక భావ విశ్లేషణ వ్యవస్థను కూడా ఇందులో అమలు చేశారు. ఒక విద్యార్థి వరుసగా "నాకు అర్థం కావడం లేదు", "నేను చేయలేను", "నేను విఫలమవుతాను" వంటి పదాలను ఉపయోగిస్తేడ వెంటనే ఆ మానసిక ఒత్తిడిని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందేలా వ్యవస్థ పనిచేస్తుందని సంస్థ వెల్లడించింది.
"మైవిజ్ ఏఐ"లో రూపొందించిన ఐదు ప్రత్యేక అధ్యయన విధానాలు విద్యార్థుల మేధో వికాసాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడ్డాయి. వాటిలో:
కొనసాగింపు పఠనం ,హోమ్‌వర్క్ సహాయం,, జిజ్ఞాసా విధానం,గణిత అభ్యాస విధానం,ప్రతిరోజు సవాలు విధానం,వంటి విధానాలు పిల్లల్లో స్వయంగా నేర్చుకునే అలవాటునుపెంపొందించేలా రూపొందించబడ్డాయి.
ఈ వేదిక సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, రాష్ట్ర విద్యా మండళ్లతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనుసరించే పలు విద్యా విధానాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంది. జాతీయ విద్యా విధానం 2020, డిజిటల్ ఇండియా లక్ష్యాలు, ఏఐ ఆధారిత విద్యా దిశానిర్దేశాలను దృష్టిలో పెట్టుకుని ఈ వేదికను అభివృద్ధి చేసినట్లు సంస్థ పేర్కొంది.
పిల్లల డేటా గోప్యత, బాధ్యతాయుత ఏఐ వినియోగం, నైతిక ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ భారత ప్రభుత్వ డిజిటల్ మార్గదర్శకాలు, బాలల భద్రతా సూత్రాలకు అనుగుణంగా ఈ వేదికను రూపొందించారు.
విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, బాల మానసిక నిపుణుల సూచనలతో ఈ వ్యవస్థ అభివృద్ధి చేయబడినట్లు సంస్థ తెలిపింది. "పిల్లల మానసికాభివృద్ధిని దెబ్బతీయకుండా, ఆలోచనా వికాసానికి సహకరించే ఏఐ వేదిక"గా దీనిని తీర్చిదిద్దినట్లు వెల్లడించింది.
ఇప్పటికే నాస్కమ్ మరియు గూగుల్ ఫర్ స్టార్టప్స్ ద్వారా గుర్తింపు పొందిన ఈ వేదికడ భారతీయ విద్యా అవసరాలకు అనుగుణంగా రూపొందిన బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణగా టెక్ రంగంలో విశేష చర్చకు దారితీస్తోంది.
ప్రత్యేకంగా ఈ వేదికను అభివృద్ధి చేసిన సంస్థ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే కావడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా మారింది. భారతీయ విలువలు, పిల్లల భద్రత, ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా రూపుదిద్దుకున్న "మైవిజ్ ఏఐ"డ భవిష్యత్ విద్యా విప్లవానికి నాంది పలికే అవకాశముందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
ప్రస్తుతం "మైవిజ్ ఏఐ" గూగుల్ ప్లే స్టోర్ మరియు యాపిల్ యాప్ స్టోర్‌లలో అందుబాటులో ఉంది. పిల్లలకు సమాధానాలు చెప్పే యంత్రంగా కాకుండాడ వారిని ఆలోచించే నాయకులుగా తీర్చిదిద్దే భారతీయ ఆలోచనగా "మైవిజ్ ఏఐ" ఇప్పుడు దేశవ్యాప్తంగా కొత్త దిశను చూపిస్తోంది.

## బలభద్రపురంలో రూ.15 కోట్ల బహుళ అంతస్తుల పారిశ్రామిక సముదాయం
## యువతకు ఉపాధి, అనపర్తికి ఆర్థిక బలం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మే:25**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బహుళ అంతస్తుల పారిశ్రామిక సముదాయానికి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు ఒకే ప్రాంగణంలో తమ యూనిట్లను ఏర్పాటు చేసుకునే విధంగా ఈ ప్రత్యేకపారిశ్రామికసముదాయాన్ని నిర్మించనున్నారు.
ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, యువనాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్లు ఎం. సత్యనారాయణ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూడ రాష్ట్రవ్యాప్తంగా 36 నియోజకవర్గాల్లో ఈ పారిశ్రామిక సముదాయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, అందులో అనపర్తి నియోజకవర్గం కూడా ఉండడం గర్వకారణమన్నారు. బలభద్రపురంలో కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.
గతంలో మహిళా పారిశ్రామిక వేత్తలకు స్థలాలు కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని



ప్రయత్నించినప్పటికీ రాజకీయ కారణాలతో అడ్డంకులు ఎదురయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నాలుగు ఎకరాల్లో 26 పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఈ సముదాయం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.
పారిశ్రామికీకరణ ద్వారానే సంపద సృష్టి సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి లక్ష్యం 2030 నాటికి ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనేదేనని ఎమ్మెల్యే అన్నారు. పెద్ద పెట్టుబడుల పరిశ్రమలతో పాటు చిన్న పెట్టుబడులతో కూడా యువత పరిశ్రమలు స్థాపించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.
అనపర్తి నియోజకవర్గంలో వ్యక్తిగత ఆదాయం రాష్ట్ర సగటుతో పోలిస్తే అధికంగా ఉందని, దానికి కారణం ఇక్కడి ప్రజల్లో ఉన్న పని సంస్కృతి అని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం, వ్యాపారం, బియ్యం మిల్లులు, కోళ్ల పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనడం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.
యువత పారిశ్రామిక రంగంలోకి రావాలని, చిన్న పరిశ్రమలు స్థాపించి భవిష్యత్తులో పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువతను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగిడ అనపర్తి నియోజకవర్గం మరింత ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఇంకా ఖాళీగా ఉన్న భూముల్లో భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కాలుష్య రహిత పరిశ్రమలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.
ఈకార్యక్రమంలో కూటమినాయకులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంధన ధరల పెంపుతో సామాన్యుడి నడ్డి విరుగుతోంది.

- **పది రోజుల్లో నాలుగుసార్లు ధరల పెంపు..**
- **పదిరోజుల్లోనే పెట్రోల్ ధర లీటరుకు రూ.7.79, డీజిల్ ధర రూ.7.81 పెంపు**
- **వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్**

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 25**
పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోతూ సామాన్య ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదలతో పాటు ప్రభుత్వాలు విధిస్తున్న భారీ పన్నుల భారం ప్రజలపై మోపడం దారుణమన్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఛార్జీలు,నిత్యావసరవస్తువులధరలుఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పది రోజుల వ్యవధిలోనే నాలుగు సార్లు ఇంధన ధరలు పెంచడం ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనన్నారు.మే 15న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.3 చొప్పున




పెంచగా, మే 19న పెట్రోల్‌పై 95 పైసలు, డీజిల్‌పై 97 పైసలు, మే 23న పెట్రోల్‌పై 97 పైసలు, డీజిల్‌పై 99 పైసలు, మే 25న తాజాగా పెట్రోల్‌పై రూ.2.87, డీజిల్‌పై రూ.2.85 పెంచారని వివరించారు. మొత్తంగా పది రోజుల్లోనే పెట్రోల్ ధర లీటరుకు రూ.7.79, డీజిల్ ధర రూ.7.81 పెరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లోనే దేశంలో అత్యధిక ఇంధన ధరలు ఉన్నాయని, పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు రూ.10 వరకు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇస్తూ ప్రజలపై మరింత భారం మోపుతోందని మండిపడ్డారు.పొరుగు రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంధన ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు చమురు కొరత ఉండదు.. ధరలు పెరగవు అంటూ హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, నేడు వరుసగా ధరలు పెంచుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.ధరలు తగ్గించాలని ఇదివరకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి, ప్రభుత్వానికి విన్నవించినా కానీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక, వరుసగా ధరలను పెంచుకుంటూనే పోతున్నారన్నారు.దీనివల్ల ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు.ప్రజల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఇంధన ధరల పెంపును ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు

# రైతుల సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

- ఒంటిమిట్ట చెరువును సోమశిల జలాలతో నింపుతాం: జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి
- మండల సర్వసభ్య సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 25:**
ఒంటిమిట్ట మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, అభివృద్ధి పనులపై చర్చలతో హోరాహోరీగా సాగింది. సమావేశంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు, సాగునీటి సమస్యలు, శ్రీరామ ఎత్తిపోతల పథకం మరమ్మతులు వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

ఈ సమావేశంలో ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీడీవో సుజాతమ్మ, తా హసిల్దార్ దామోదర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పలువురు ఎంపీటీసీలు, ఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో రైతుల తరఫున పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. రైతులు అధిక సంఖ్యలో ఉన్న ఒంటిమిట్టలో రైతు భరోసా కేంద్రం లేకపోవడం, రైతులు తక్కువగా ఉన్న కొత్త మాధవరంలోరైతుభరోసాకేంద్రంకొనసాగుతుండడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. దీనివల్ల ఒంటిమిట్ట రైతులు దూరప్రాంతమైన కొత్త మాధవరానికి వెళ్లాల్సి వస్తోందని,రైతులుఅనేకఇబ్బందులుఎదుర్కొంటున్నా రని తెలిపారు. వెంటనే ఒంటిమిట్టలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఒంటిమిట్ట చెరువుకు శాశ్వతంగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సోమశిల వెనుక జలాల నుంచి శ్రీరామ ఎత్తిపోతల పథకంద్వారానీటినితీసుకొచ్చేచర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న శ్రీరామ ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టేందుకు రూ.12 కోట్ల నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పనులు పూర్తయిన అనంతరం ఒంటిమిట్ట చెరువులో సమృద్ధిగా నీటిని నింపి మండలంలోని రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఒంటిమిట్ట చెరువులో భారీ జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో నెంబర్ వన్ చేస్తామన్నారు.

ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను



దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా అధికారులు సమీక్ష నిర్వహించారు. రైతు సమస్యల పరిష్కారం, సాగునీటి వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారులకు నోటీసులు ఇస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ లు గీతాదేవి సుంకేసుల భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు కుక్కమూడి ప్రసాద్ వినతి పత్రం

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, మే 25;**
ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయించాలని కోరుతూ పల్నాడు జిల్లా దుర్గి మండలం కోలగుట్ల గ్రామం కొత్తపల్లి వారి వివాహ కార్యక్రమానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్ ను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు పలు ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని, ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటై సభ్యులుగా నియామక పత్రాలు తీసుకొని 9 నెలలు గడుస్తున్న సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని ఈ విషయాన్ని ఈ కమిటీలకు ఛైర్మన్గా ఉన్న పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన కాలయాపన చేస్తున్నారని,

ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యలు ఎక్కువగా ఉన్నాయనివాటిపై పనిచేసే నివేదిక అందించవలసిన అవసరం మాపై ఉందని

ఎస్సీ ఎస్టీల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, గుంటూరు బాపట్ల జిల్లాలలో ఇప్పటికే రెండుసార్లు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేశారని, ఈ జిల్లాలో పౌరోహక్కుల దినోత్సవం అధికారులు సక్రమంగా నిర్వహించడం



లేదని చట్టాలపై హక్కులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందని చట్టాలపై అవగాహన లేకపోవడం వలన సమాజంలో దళితులపై దాడులు జరుగుతున్నాయని, పౌరహక్కుల దినోత్సవం సక్రమంగా జరిగేలా చూడాలని, ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీలు దాడులకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్లలో రిపోర్ట్ ఇస్తే పోలీస్ వారు వెంటనే కేసులు రిజిస్టర్ చేయడం లేదని చేసేలా చూడాలని,

జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇప్పించే విధంగా చూడాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సోషల్ వెల్ఫేర్ డిడి ఈ.రాజేశ్వరమ్మ డివిఎంసి కమిటీ సభ్యుల పట్ల, దళితుల పట్ల వివక్ష చూపిస్తున్నారని, సమావేశాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని

ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు





పరిష్కరించేలా చూస్తానని

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు త్వరితగతిన ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను మరియు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల దాసు (బిక్షం) ను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు గుత్తి వందనం,ఇరికి సాగర్, అంకూరి రాములు, కొత్తపల్లి అమృతరావు, పొన్నాల ప్రవీణ్ కుమార్, పాస్టర్ ఆలేటి జోషప్ శాలవాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# జనసేన జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్ రెడ్డి?

- వైసిపి నుంచి వచ్చిన వారికి పెద్ద పీట
- కార్యకర్తల్లో అసంతృప్తి

**నెల్లూరు, మే 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షపదవి వ్యవహారం కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. జనసేన జిల్లా అధ్యక్షుడి రేసులో అనేకమంది ఉన్నారు. పార్టీనే నమ్ముకుని ఉన్న కరడుగట్టిన జనసైనికులు ఇందులో ఉన్నారు. వీరందరిని కాదని వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరించిన చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి జిల్లా అధ్యక్షపదవి కట్టబెడుతున్నారనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది.

**ఎవరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి**

ప్రవీణ్ కుమార్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. అప్పట్లో నెల్లూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన పి.వి.ప్రసన్నరెడ్డికి సమీప బంధువని తెలుస్తోంది.

నెల్లూరు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న ఆనం కుటుంబీకులతో వివాదాల నేపథ్యంలో

నెల్లూరుజిల్లాకు దూరంగా వెళ్లిపోయి వ్యాపారాలు చేసుకుంటున్నారు. వైసిపి ఆవిర్భావంతో ఆ పార్టీకి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. మాజీ మంత్రి, ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డితో ఆయనకు సత్సంబంధాలున్నాయి. ఆయనతోనే వైసిపిలో ప్రయాణం చేశారు. మారిన రాజకీయ పరిస్థితులతో బాలినేని జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆయన ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలో కూడా జనసేనలో పెత్తనం చేస్తున్నా



రని విమర్శలున్నాయి. బాలినేని శ్రీనివాసరెడ్డి సిఫారసుతో వైసిపి నుంచి వచ్చిన ప్రవీణ్ కుమార్ రెడ్డికి జిల్లా అధ్యక్షపదవి కట్టబెడుతున్నారనే ప్రచారం సాగుతోంది.

**పాపం.. కొట్టే..**

ప్రజారాజ్యం, జనసేన పార్టీల ఆవిర్భావం నుంచి నెల్లూరుజిల్లాలో కొంతమంది నాయకులున్నారు. వారిలో కొట్టే వెంకటేశ్వర్లు ప్రథముడు కొట్టే వెంకటేశ్వర్లు ప్రజారాజ్యం ఆవిర్భావం సమయంలో నెల్లూరుజిల్లాలో ఆ పార్టీ వాణి బలంగా వినిపించారు. ప్రజారాజ్యం ను కాంగ్రెస్లో కలిపేసిన తర్వాత జనసేన ఆవిర్భావంతో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి జనసేన సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు.

ఇప్పటికి ఆ పార్టీ తరుపున చురుకుగా వ్యవహరిస్తున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, నాగబాబుతో వెళ్లి మాట్లాడే చనువు ఉంది. జిల్లా అధ్యక్షపదవికి కొట్టే వెంకటేశ్వర్లు అర్హుడని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీ మాత్రం పాపం ఆయన్ను అంతగా గుర్తించినట్లు లేదు. ఆయన పరిస్థితి చిరంజీవి, పవన్ కళ్యాణ్ సినిమాలకు కటౌట్లు ఏర్పాటు చేయడం, సినిమా హాళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడం, ఫ్యాన్స్కు సినిమా టికెట్లు ఇవ్వడం వరకే పరిమితమైంది. ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న కొట్టేకు మొండి చేయి చూపించి దిగుమతి చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరో నాయకుడు నూనె మల్లికార్జునయాదవ్ కూడా జనసేనలో ఎన్నికల తర్వాత చేరారు. అయితే నెల్లూరులో పార్టీ కోసం సిన్సియర్ గా పనిచేశారు. ఆయనకు కూడా మొండి చేయి చూపించినట్లు సమాచారం. వీరు కాక మరో ఇద్దరు నాయకులు కూడా జనసేన జిల్లా అధ్యక్షపదవిపై ఆశ పెట్టుకున్నారు. అయితే వారిద్దరి పనితీరు నచ్చక వారి పేర్లను పరిగణనలోకి తీసుకోలేదని తెలుస్తోంది. మొత్తానికి వైసిపినుంచి దిగుమతి అయిన ప్రవీణ్ కుమార్రెడ్డిని అధ్యక్షపదవి వరించిందని జనసైనికులు గుసగుసలాడుకుంటున్నారు. అధికారి కంగా ఆయన పేరు ప్రకటించిన తర్వాత పార్టీలో ఎంతమంది ఉంటారో.. ఎంతమంది జంప్ అవుతారో వేచి చూడాల్సిందే.

# తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను





**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్ :మే25**
తిరువూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు సమన్వయంతో పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విజయవాడ, మైలవరం నియోజకవర్గ తిరువూరు నియోజకవర్గ దారి పొడవున ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుకి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తిరువూరుకి చేరుకున్న అనంతరం ముందుగా వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరువూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా స్థానం లభిస్తుందని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వాలలో అత్యధికంగా చేసిన వారికి కూడా ప్రాధాన్యత లభిస్తుందన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొని తిరువూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఈ యొక్క కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం జనసేన ఇన్చార్జి అక్కల గాంధీ, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ రావి సౌజన్య, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, కొంపల్లి నాని, తూర్పు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కమ్మిలి రంగా, నెరుసు కృష్ణాంజనేయులు, రామాయణపు కోటి, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో దారుణం: గర్భవతిని ఢీకొట్టి పరారైన బైక్ రాయుళ్లు.




**నెల్లూరు, మే 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
గూడూరు పట్టణంలోని కోర్టు సెంటర్ సమీపంలో అత్యంత వేగంతో దూసుకొచ్చిన కొందరు యువకులు, అమాయకపు గర్భవతిని, ఆమె భర్తని ఢీకొట్టి, కనీస మానవత్వం కూడా లేకుండా అక్కడి నుండి పరారైన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలంరేపింది. మంగళవారం మధ్యాహ్నం కోర్టు సెంటర్ ప్రాంతం జనసంచారం తో ఉన్న సమయంలో, ఈ సంఘటన చోటు చేసుకుంది.

నీలం (బ్లూ) రంగు పల్సర్ బైక్పై వచ్చిన ఇద్దరు యువకులు, అతివేగంతో, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ బైక్ వెళుతున్న భర్తని భార్య అయిన గర్భవతిని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు.

ఈ ప్రమాదంలో సదరు మహిళ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానికులు, బాధితురాలిని గమనించిన ప్రజలు ఆందోళన చెందారు.

అయితే, కింద పడి ఉన్న మహిళను చూసి కూడా, ఆ యువకులు తమ బైక్ను ఆపకుండా వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు.

ఈఅమానవీయమైన ఘటనపై స్థానికులుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఇటువంటి “పోకిరి“ వేషాలతో వాహనాలను నడుపుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బాధితురాలిని వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న గూడూరు పోలీసులు, కోర్టు సెంటర్,పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా (CCTV) ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

నిర్లక్ష్యంగావాహనం నడిపి ప్రమాదం జరిగిన తర్వాత పారిపోవడం చట్టరీత్యా నేరం.ఇలాంటి వ్యక్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ముఖ్యంగా గర్భిణీలు. వృద్ధుల. భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలో ఈనెల 27,28 జరుగు మహానాడు ను విజయవంతం చేద్దాం.

## లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి..జనసముద్రం న్యూస్ మే 25**
లక్కిరెడ్డిపల్లి మండలశీ క్లస్టర్ పరిధిలోని ఈ నెల 27,28వ తేదీలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమం షేక్ కన్వెన్షన్ హాల్లో పసుపు పండగల నిర్వహించడం జరుగుతుందని మండలాధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇందును పొదుపుచర్ల లో భాగంగా ఈసారి రాష్ట్ర ప్రభుత్వం హైబ్రిడ్ విధానంలో మహానాడుని నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలో కూడా మహానాడు ను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా, యువజనవ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరై తెలుగు తమ్ములకు దిశా నిర్దేశం చేయనున్నారని యనమల మదన్ మోహన్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు



గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క పసుపు సైనికుడు హాజరై పెద్ద ఎత్తున జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

ఈ సమావేశ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్ , సర్పంచ్ లు లక్ష్మీనారాయణ, కేశవయ్య,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు,గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరులో మంత్రి నారాయణ తన రాజ్యాంగాన్ని నడిపిస్తూ. ప్రజాస్వామ్యా పాలనకు విఘాతం కలిగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**- నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం విజయకుమార్ రెడ్డి**




**నెల్లూరు, మే 25, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు నగరంలో చేపట్టిన డిలిమిటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తం.
మంత్రి నారాయణ తన ఇష్టానుసారంగా డివిజన్లను విడదీయడం.. కలపడం చేశారని ధ్వజమెత్తారు.
అస్తవ్యస్తమైన డీలిమిటేషన్ ప్రక్రియతో నగర స్వరూపం.. ముక్కలు ముక్కలుగా మారిపోయింది.
ఒకే వీధిలో రోడ్డు కు ఒక పక్క ఒక డివిజన్.. మరో పక్క వేరే డివిజన్ ఉండటాన్ని ఎప్పుడూ చూసి ఉండమన్నారు.
అధికార పార్టీ.నాయకులు సూచనలతో,కార్పొరేషన్ అధికారులు,వారు చెప్పిన దానికి తానా తందాన అంటూ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను.. చిందరవందరగా చేపట్టడం జరిగిందన్నారు.
పెన్నా నదికి ఇటుపక్కన ఉన్న బర్మాషాల్ గుంట అవతల వైపున గాంధీ గిరిజన కాలనీ,తీసుకొని ఒకే డివిజన్ గా ఏర్పాటు చేయడం మునిసిపల్ చట్ట నిబంధనలకు విరుద్ధమన్నారు.
13 డివిజన్ లో ఉన్న ఒక ప్రాంతాన్ని తీసుకువెళ్లి 16 డివిజన్ లో కలపడం..అలాగే 16 డివిజన్లో ఉన్న కొంత ప్రాంతాన్ని తీసుకెళ్లి 13 డివిజన్లో కలపడం.. చూస్తుంటే డివిజన్ల పునర్విభజన ప్రక్రియ మూడు ముక్కలాటను తలపిస్తుందన్నారు.
పూర్తిగా మైనారిటీలు నివసిస్తున్న ప్రాంతమైన 43వ డివిజన్ ను నాలుగు ముక్కలుగా చేసి.. మైనారిటీల ఐక్యత విడదీసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.
పెద్ద డివిజన్ గా ఉన్న 43వ డివిజన్ ను పరిపాలన సౌలభ్యం కోసం రెండు డివిజన్ లుగా విభజించి ఉంటే.. సరిపోయి ఉండేదని..కాని ఇలా చేయడం పట్ల ప్రజలు గందరగోళానికి గురయ్యే పరిస్థితి తీసుకువచ్చారన్నారు.
మంత్రి నారాయణ అవగాహన రాహిత్యంతోనే.. డివిజన్ల పునర్విభజన ప్రక్రియగాడి తప్పిందన్నారు.
నిన్నటి రోజున నెల్లూరు డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో ఉన్న అభ్యంతరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకమిషనర్‌కలిసితెలియజేయడం జరిగిందన్నారు.
కనీసం ఎస్ఐఆర్ ను దృష్టిలో పెట్టుకొని.. డివిజన్ల పునర్విభజన ప్రక్రియ చేపట్టంటే బాగుండేదన్నారు.
సెప్టెంబర్ 7వ తేదీ కి ముగినున్న ఎస్ ఐ ఆర్ తో లిస్టులో మార్పులు వచ్చే అవకాశం ఉందని.. దీన్ని మరిచి ఈరోజు వార్డుల పునర్విభజన ప్రక్రియ చేపట్టడం.. సరైన విధానం కాదన్నారు.
ఈరోజు కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న వ్యతిరేక భావనతోనే.. సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలనే దురుద్దేశంతోనే.. అధికార పార్టీ ఈ విధంగా వ్యవహరిస్తుందన్నారు.
మంత్రి నారాయణ వ్యవహార శైలి ప్రజాస్వామ్య.. స్ఫూర్తికి విగతం కలిగిస్తోందన్నారు..
మీరు చేస్తున్న తప్పులను ఈరోజు ప్రజాస్వామ్యంలో ఎండగడతామని హెచ్చరించారు.
కూటమి ప్రభుత్వం కనీసం నాడు నేడు.. లో జిల్లాలోని అసంపూర్తిగా ఉన్న స్కూల్లో నిర్మాణాలను కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు.
ఏదో నగరంలో రెండు మూడు స్కూల్స్ కి రంగులేసి రెండు బిల్డింగ్ కట్టి.. మేమేదో చేసేసాము అని చెప్పుకోవడం సరైన విధానం కాదన్నారు.
ఈరోజు మంత్రి నారాయణ ఎన్ టీమ్ సభ్యులకు నెల్లూరు నగరాన్ని అప్పనంగా దోచిపెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా ఒకటే చెబుతున్నాం డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. మార్పులు చేపట్టాలి లేకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# భూ కబ్జా దారులు నుండి దళితులకు న్యాయం చేయండి కలెక్టర్ సారు..!!

**- దళితులు భూములు జోలికి వస్తే సహించేది లేదు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శు వర్గ సభ్యులు ఎం హరినాధ రెడ్డి . మరియు జిల్లా పార్టీ కార్యదర్శి ఎం మురళి గారు కబ్జాదారులకు హెచ్చరిక చేశారు.**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మే 25 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో ఎర్రగుంట కోట గ్రామం లో తిరుగుడుపల్లి దళిత వాడకు సంబంధించి సర్వేనెంబర్ 1066 లో భూమి పరిశీలన చేయడం జరిగినది.. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హరినాద్ రెడ్డి .జిల్లా పార్టీ కార్యదర్శి ఎం మురళి మాట్లాడుతూ
తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం
ఎర్రగుంట కోట పంచాయతీ తిరుగుడుపల్లి దళిత గ్రామానికి సంబంధించి సర్వేనెంబర్ 10 66 లో విస్తీర్ణం557 ఎకరాల 71 సెంట్లు ప్రభుత్వ బంజరు భూమి ఉండగా సదరు భూమిలో 527 ఎకరాలు కబ్జాకుగురికాగా30 ఎకరాలు 2017 సంవత్సరంలో తిరుగుడుపల్లి దళితులకు రెవెన్యూ అధికారులు 25 మందికి హద్దులు చూపించడం జరిగినది అన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది భూకబ్జాదారులు రాజకీయ అండదండలతో జెసిబి మిషన్ పెట్టి సదును చేస్తుండగా తిరుగుడుపల్లి దళితులు అడ్డుకోవడం జరిగిందని అన్నారు.
రెవెన్యూ అధికారులకు చెబుతున్నాం వెంటనే సదరు భూమిని భూమి పక్కనే ఉన్నటువంటి తిరుగుడుపల్లి దళితులకు భూమిని సబ్ డివిజన్ చేసి హద్దులు చూపెట్టి దళితులకు ఒక్కొక్కరికి 1ఎకరా 50 సెంట్లు చొప్పున కేటాయించి జరగబోయే ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమంలో చట్టాలు పాసుబుక్కులు ఇవ్వాలని అన్నారు. అలా సదరు భూమిని సబ్ డివిజన్ చేయనా పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను కలుపుకొని సదరు భూమిలోఎర్రజెండాలు పాతి అక్కడే ఉన్నటువంటి దళితులకు పంచి పెడతామని రెవెన్యూ అధికారులకు హెచ్చరిక చేస్తున్నాము.
అదేవిధంగా సదురు పంచాయతీలో సర్వేనెంబర్ 1155 లో విస్తీర్ణం 222 ఎకరాలు భూమిని కూడా పక్కనే ఉన్న బాల్రెడ్డిపల్లి ఎస్సీ ఎస్టీ గ్రామ ప్రజలకు పంచాలి.
అదేవిధంగా సర్వేనెంబర్ 1295/1.2.3.4.5 నెంబర్లలో గల భూమి విస్తరణ 100 ఎకరాలను కబ్జా చేసి మామిడి చెట్లను నాటినటువంటి కబ్జాదారులు పైన వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని సదరు భూమిని పక్కనే ఉన్నటువంటి బాలాజీ నగర్. శివాజీ నగర్ ఎస్టీ కాలనీ వాసులకు కేటాయించాలని అధికారులకు తెలియజేసుకుంటున్నాము లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పట్టి పోరాటాలకు సిద్ధమవుతావని రెవెన్యూ అధికారులకు హెచ్చరిక చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జ్యోతి చిన్నయ్య. రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి. దార్ల రాజశేఖర్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కటారి గోపాల్ డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి. ఎం జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి.ఎం వెంకటరమణ. శంకరయ్య. ఆదిలక్ష్మి తదితరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ కూలీల ప్రాణాలతో చెలగాటం ఆపాలి

**- మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు పూర్తి నష్టపరిహారం వెంటనే అందించాలి.**
**- సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా, డిఆర్ఓకు వినతిపత్రం సమర్పణ.**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మే 25 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పెనగలూరు మండలం లో ఉపాధి హామీ పనులకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కూలీలు మృతి చెందగా, 53 మంది తీవ్రంగా గాయపడిన విషాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికీ సరైన స్పందన చూపకపోవడం దారుణమని సీఐటీయూ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల ఏప్రిల్ 16న రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం వెలగచెరువు గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో 54 మంది కూలీలతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో పెంచలయ్య, వెంకటయ్య మృతి చెందగా, మిగిలిన వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా ప్రభుత్వం ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు తగిన సహాయం
అందించకపోవడం అన్యాయమని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, పూర్తి నష్టపరిహారం, మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం, తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు, క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం
నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడూరు నియోజకవర్గ సీఐటీయూ నాయకురాలు ఏ. శిరీషా, పి. జాన్ ప్రసాద్, మనీ, శ్రీలక్ష్మితో పాటు తిరుపతి సీఐటీయూ నాయకులు, వేణుగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. హేమలత మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలు రోజువారీ జీవనోపాధి కోసం ప్రాణాలకు తెగించి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన రోజుట్రాక్టర్‌లో అధిక సంఖ్యలో కూలీలను తరలించడం, సరైన భద్రతా చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.
ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం వెంటనే మానవత్వంతో స్పందించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
నాయకులు మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన కూలీలు ఇంకా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. గాయపడిన ప్రతి కూలీకి మెరుగైన వైద్యం ఉచితంగా అందించడంతో పాటు, ప్రమాదానికి గురైన వారందరికీ తక్షణ నష్టపరిహారం
చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల రవాణాలో భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ధర్నా అనంతరం బాధితులు, కూలీలు, సీఐటీయూ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. బాధితుల సమస్యలను పూర్తిగా విన్న డిఆర్ఓ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే డీఎంహెచ్వోను పిలిపించి బాధిత ప్రాంతంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పీడీతో పాటు సంబంధిత ఉన్నతాధికారులను పిలిపించి కూలీలకు రావాల్సిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రమాదానికి సంబంధించిన అంశాలపై అవసరమైన పోలీసు కేసులు, పరిపాలనా అంశాలను కూడా వెంటనే పరిశీలించాలని అధికారులకు ఆదేశించిన డిఆర్ఓ, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలపై డిఆర్ఓ సానుకూలంగా స్పందించడం పట్ల కూలీలు, సీఐటీయూ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి కూలీలు కే లక్ష్మమ్మ ఎం సుబ్బమ్మ ఆర్ హరిబాబు ఎం ధనమ్మ ఎం వెంకటయ్య ఆర్ రాజమ్మ ఆర్ సంపూర్ణ డి ఈశ్వరమ్మ ఆర్ రాజమ్మ ఆర్ రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాపాక సహకార సంఘంలో ఏజీఎం ఆకస్మిక తనిఖీలు





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 25/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక రాపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఏజీఎం కృష్ణమోహన్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గత కొద్ది రోజులుగా సాగుతున్న ఈ తనిఖీలు మరో వారం రోజుల పాటు కొనసాగుతాయని, అనంతరం పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించి, జిల్లా చైర్మన్‌కు నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు. 2023 జనవరిలోనే ప్రహరీ గోడ నిమిత్తం రూ 6,90,000 బిల్లు తీసుకున్నప్పటికీ, ఇప్పటికీ గోడ నిర్మాణం పూర్తి చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏజీఎం, దీనిపై జరిమానా విధిస్తామన్నారు. సొసైటీలో 810 మందికి పైగా రైతులుండగా, కేవలం 89 మంది ఖాతాల్లోనే రూ 12.50 లక్షల షేర్ క్యాపిటల్ జమ అయిందని, మిగిలిన వారి ఖాతాల్లో జమ కాకపోవడానికి సీఈఓ నిర్లక్ష్యమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో రైతులకు యూరియా అందించడంలో సీఈఓ పూర్తిగా విఫలమయ్యారని రైతులు ఏజీఎంకు ఫిర్యాదు చేశారు. నిజాయితీగా తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను వెలికి తీయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# కృష్ణ మయూరి మా రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 25**

రాయచోటిలో నూతనంగా ఏర్పాటు చేసిన "కృష్ణ మయూరి మా రెస్టారెంట్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రెస్టారెంట్ యాజమాన్యం అయిన రవీంద్ర శిల్ప కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన లితెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.
**ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ**
స్థానికంగా యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి నూతన వ్యాపార సంస్థలు మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అభినందించారు
అలాగే రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు క్రీడా రంగ అభివృద్ధికి సేవలు కొనసాగాలని ఆకాంక్ష

**- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్**



**జనసముద్రం న్యూస్,**
**కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 25,**

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శ్రీ అనిమిని రవి నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు,
తిరుపతిలోని తిమ్మనాయుడుపాలెంలో ఉన్న చైర్మన్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,
పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు,
రాష్ట్ర క్రీడా రంగ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు, యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందిస్తూ క్రీడా రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని అభిలషించారు.
రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా శాఖ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు, క్రీడా రంగ అభివృద్ధికి సేవలు కొనసాగాలని ఆకాంక్ష, జగదీశ్వరి దంపతులు మాట్లాడుతూ క్రీడాకారుల అభివృద్ధికి శాప్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనిమిని రవి నాయుడు నాయకత్వంలో రాష్ట్ర క్రీడా రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పటి. వెంకట్రావు, చిన్నబాబు, మూడే. కృష్ణ నాయక్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రామాపురం మండలంలో విస్తృతంగా పర్యటించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

## - వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు





**రామాపురం జనసముద్రం న్యూస్ మే 25**

రామాపురం మండలం రాచపల్లి గ్రామం పొలిమేర పల్లె కి చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు మరియు సంక్షేమ పథకాలకు మరియుముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజన్ కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి 30 కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగింది. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
ఈ కార్యక్రమంలో రాచపల్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి,

భీమారం లో రైతుల ధర్నా, జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 25,2026:



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని సోమవారం రోజున జాతీయ రహదారి 63 పై భీమారం మండల రైతులు ధర్నా నిర్వహించారు, రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు, పలువురు రైతులు మాట్లాడుతూ వరి ధాన్యం విక్రయించి రోజులు గడుస్తున్న ఇంకా కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించకపోవడంతో రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుందని, వెంటనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి లారీలను ఏర్పాటు చేసి వర్షాలు రాకముందే ధాన్యాన్ని తరలించాలని రైతులు విజ్ఞప్తి చేశారు, ధర్నా నిర్వహిస్తున్న రైతుల వద్దకు భీమారం ఎస్సై ఏ. రాజేందర్, విచ్చేసి రైతులతో మాట్లాడి రైతులెవరు ఆందోళన చెందవద్దని, ఇక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి తొందరలోనే ఇబ్బందులను తొలగించడానికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు,
ఈ కార్యక్రమంలో భీమారం మండలం రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమం,




జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 25,2026:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ అన్నారు, సోమవారం భీమారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు,
భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్, మాట్లాడుతూ భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి తండా వార్డులో డ్రైనేజీ పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయిందని, వర్షాకాలం రాకముందే వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని, వార్డు ప్రజలు ప్రకాష్, టిల్లు, శ్యామ్ లాల్, వినతి పత్రం అందజేసినట్టు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రాకేష్ శర్మ, రాజమౌళి, ధర్మయ్య, భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దల మల్లేష్ పాల్గొన్నారు

## మహిళ సంఘాల భవనాలకు భూమి పూజలు



జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే,25,2026;



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని మహిళా సంఘాల భవనాలు, వివో సమైక్య, భవనాల కోసం హైదరాబాదు నుండి వర్చువల్ గా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు భీమారం మండల ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, భీమారం మండల కేంద్రంలో మండల సమైక్య భవన్ కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్టు, ఎల్కేశ్వరం, ఆరేపల్లి, బూరుగుపల్లి, నర్సింగాపూర్, గ్రామపంచాయతీ ల పరిధిలో వివో భవనాలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు, మండల వ్యాప్తంగా జరిగిన శంకుస్థాపన కార్యక్రమాలలో భీమారం మండల తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, సర్పంచులు పర్తి రెడ్డి సువర్ణ, ఆకుదారి వీరయ్య, పెద్దల రూప, మడే మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు




# ప్రజల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో 'గ్రామ దర్శిని'.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.





ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ద్వారకా తిరుమల మండలం తిరుమలేంపాలెం గ్రామంలో సోమవారం రాత్రి 'గ్రామ దర్శిని 2.0' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు గారి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఒక వేదికగా నిలిచింది.
గడచిన రెండు సంవత్సరాల కూటమి పాలనలో తిరుమలేంపాలెం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను నాయకులు వివరించారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో గ్రామంలో చేపట్టిన పనులను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో గ్రామానికి అవసరమైన మరిన్ని మౌలిక వసతుల కల్పనపై సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతైనా ఉందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.
వీటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ద్వారకా తిరుమల మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ దర్శిని ఆవశ్యకతను వివరించారు.మండల గ్రామ దర్శిని సమన్వయ కమిటీ సభ్యులు మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మాజీ ఎంపీపీ మరియు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, జడ్పీటీసీ శ్యామ్యులు, తిరుమలేంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు కంపసాటి రామకృష్ణ, మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పావులూరి నెహ్రూ గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో నిర్వహించిన మహిళా శిశు చైతన్య కార్యక్రమం

జనసముద్రం న్యూస్ మే 25: డిండి :-




ఐసిడిస్ దేవరకొండ ప్రాజెక్ట్ పరిధిలోని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని అంగన్వాడిలో మహిళా శిశు చైతన్యం కార్యక్రమంలో భాగంగా సోమవారం పోషణపక్షం కారక్రమం నిర్వహించి చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు న్యూట్రిషన్ ఫుడ్,పోషణలోని సమతుల్య ఆహారం,ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు.అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాలు ఉండాలని సూచించారు.జంక్ ఫుడ్,అధిక చక్కెర,ఉప్పు,నూనె మరియు ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగాన్ని తగ్గించాలని తెలియజేశారు.
గర్భిణీలు,బాలింతలు మరియు పిల్లలు సరైన పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.
తగినంత నీరు,మజ్జిగ,కొబ్బరి నీరు,నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.అధిక బరువు మరియు ఊబకాయం నివారణకు ప్రతిరోజూ యోగా,నడక, వ్యాయామం మరియు శారీరక శ్రమ అవసరమని వివరించారు.
పెద్దలు రోజుకు కనీసం 3060 నిమిషాలు,పిల్లలు కనీసం 60 నిమిషాలు శారీరక వ్యాయామం చేయాలని తెలియజేయారు.
మొబైల్ ఫోన్,టీవీ వినియోగాన్ని తగ్గించి,రోజుకు 78 గంటల నిద్ర అవసరమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్యకుమారి, చంద్రకళ, ఆయాలు పార్వతి,నాగమణి, సైదమ్మ,ఆశ వర్కర్ సరిత తల్లులు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు





# భద్రాచలంలో కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ. న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్ దారుణ హత్యపై బార్ అసోసియేషన్ తీవ్ర నిరసన



కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు...

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మే 25 :

హైదరాబాద్‌లో న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్ పై జరిగిన దారుణ అమానుష హత్యను ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ పిలుపు మేరకు భద్రాచలం కోర్టు పరిధిలోనిసీనియర్,జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులంతా కోర్టు ప్రాంగణంలో సమావేశమై, అమరజీవి ఖాజా మోయిన్‌ఉద్దీన్ కు శ్రద్ధాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ... ఖాజా మోయిన్‌ఉద్దీన్ పై జరిగిన దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని, ఈ అమానుష ఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు,బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై ఇలాంటి పగటిపూట దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు.సభలో వ్యక్తమైన తీవ్ర ఆందోళన ప్రకారం... దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు హద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే న్యాయాన్ని రక్షించేవారే కరువవుతారని న్యాయవాద లోకం హెచ్చరించింది. న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని' ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని బార్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యావత్ రాష్ట్ర రాష్ట్ర న్యాయవాద లోకం ఏకమై విస్తృత స్థాయి పోరాటానికి వెనకాడబోమని స్పష్టీకరించింది . అదేవిధంగా ఈ హత్యకి కారకులైనటువంటి నేరస్తులను త్వరితగతిన పట్టుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది .
ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ,భజన సతీష్, ఎంవి రమ, సాధన పల్లి సతీష్, పాయం రవివర్మ, ఎస్.మల్లేష్, దాట్ల సంధ్య, బి రామకృష్ణ,వి. రవితేజ,సౌజన్య, చందన, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీనివాస్, అరవింద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram